


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 345 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శనివారం 15 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :345 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SAT 15 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




80 వ స్వాంతంత్ర్య దినోవ్సవం సందర్భంగా 2026 ఆగస్టు 14న జాతినుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కీలక ప్రసంగం చేశారు. ఉగ్రవాదానికి ఆశ్రయం కల్పిస్తున్న దేశంతో సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకోవడం నిర్ణయాకత్మక చర్య అని ఈ సందర్భంగా అన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నవారికి ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. అదే విధంగా ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా పర్యవసానాలు ఎదుర్కోవాల్సిందేనని.. ఆపరేషన్ సింధూర్ ద్వారా సాయుధ బలగాలు చూపిన శౌర్యాన్ని గుర్తు చేశారు.నక్సలైట్ల నిర్మూలన దేశం సాధించిన గొప్ప విజయమని ఈ సందర్భంగా చెప్పారు. బస్తర్ ప్రాంతంలో నక్సలిజం తగ్గి.. సాంస్కృతికంగా చాలా మార్పులువస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి ఉన్నప్పటికీ భారత ఎకానమీ వృద్ధిలోనే ఉందని ఈ సందర్భంగా ముర్ము చెప్పారు. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల ప్రజలను పేదరికం నుంచి బయటవేసినట్లు చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ న్యాయానికి దూరం కాకూడదని అన్నారు. పేదలకు కూడా న్యాయం అందాలని ఆకాంక్షించారు. జుడీషియల్ వ్యవస్థలో ఉన్న ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని ఆలోచించాలని సూచించారు.

## డేటా సెంటర్లకు నీటి సరఫరాపై అది దుష్ప్రచారం మాత్రమే...



- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని చంద్రబాబు ఆదేశం
- లోటు వర్షపాతం దృష్ట్యా నీటిని పొదుపుగా వాడాలని అధికారులకు స్పష్టం
- పోలవరం, వెలిగొండ సహా 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని సూచన
- అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై అధ్యయనం చేయాలని ఆదేశం

-మిగతా2లో

## 22 కి.మీ. రోడ్డుకు రూ. 1,519 కోట్ల ఖర్చు చూపిస్తున్నారు

- అమరావతి పేరుతో భారీగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న అంబటి
- తాత్కాలిక భవనాలు, స్టీల్ బ్రిడ్జిల పేరుతో వేల కోట్లు తగలేస్తున్నారని ఆరోపణ
- కమీషన్ల కోసం అంచనాల బడ్జెట్ పెంచుకుంటూ పోతున్నారని విమర్శ



అమరావతి రాజధాని నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పన పేరుతో కూటమి ప్రభుత్వం భారీగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, అమరావతి అనేది అద్భుత నగరం ఎంతమాత్రం కాదని అన్నారు. అది కేవలం అవినీతి, దోపిడీకి నిలయంగా మారిందని విమర్శించారు. రాజధాని నిర్మాణాలు ఎప్పటికీ పూర్తి కావని... తాత్కాలిక భవనాలు, స్టీల్ బ్రిడ్జిల పేరుతో అప్పులు చేసి మరీ వేల కోట్ల రూపాయలు తగలేస్తున్నారని అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తూ, 22 కిలోమీటర్ల రోడ్డుకు రూ. 1,519 కోట్ల ఖర్చు చూపిస్తున్నారని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా లేని

-మిగతా2లో



## 58 ఆధునిక అగ్నిమాపక వాహనాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు..

### రూ.40 కోట్ల విలువైన 58 అధునాతన ఫైర్ వాహనాలకు జెండా ఊపిన సీఎం చంద్రబాబు

- వీటిలో ఫైర్ ఫైటింగ్ వాహనాలు, వాటర్ బౌజర్లు, క్విక్ రెస్పాన్స్ వెహికల్స్ ఉన్నాయి
- మూడు దశల ఆధునీకరణ ప్రణాళికలో భాగంగా రెండో విడతలో ఈ వాహనాల కొనుగోలు
- ప్రమాదాలకు వేగంగా స్పందించి ఆస్తి, ప్రాణనష్టాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాజధాని అమరావతిలోని సీడ్ యాక్సెస్ రోడ్డులో శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.40 కోట్ల విలువైన 58 అధునాతన అగ్నిమాపక వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రంలో అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు మరింత వేగంగా, సమర్థవంతంగా స్పందించడమే లక్ష్యంగా ఈ ఆధునికీకరణ చేపట్టారు.



కొత్తగా సమకూర్చిన ఈ వాహనాల్లో గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో సేవలు అందించేందుకు 25 అధునాతన ఫైర్ ఫైటింగ్ వాహనాలు, భారీ ప్రమాదాల సమయంలో నిరంతరాయంగా నీటిని సరఫరా చేసేందుకు 14,000 లీటర్ల సామర్థ్యం గల 20 వాటర్ బౌజర్లు ఉన్నాయి. వీటితో పాటు ఇరుకైన, రద్దీ ప్రదేశాల్లోకి వేగంగా చేరుకునేందుకు 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ వాహనాలను కూడా అందుబాటులోకి తెచ్చారు.

-మిగతా2లో



## హద్దులు దాటొద్దు, భాష జాగ్రత్త!

### జనసైనికులకు మరోసారి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం

- సోషల్ మీడియా వాడకంపై జనసేన శ్రేణులకు పవన్ కల్యాణ్ మార్గదర్శకాలు
- వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం వాడొద్దని స్పష్టం
- కూటమి ప్రభుత్వ స్ఫూర్తికి అనుగుణంగా వ్యవహరించాలని సూచన
- పార్టీ క్రమశిక్షణ, అంతర్గత విషయాలపై 9 కీలక మార్గదర్శకాలు జారీ

సోషల్ మీడియా వేదికగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన వైఖరిపై జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.

-మిగతా2లో


## స్కూల్ ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలి

### రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి



- ప్రైవేట్ స్కూళ్ల ఫీజులపై ఆకునూరి మురళి ఆందోళన
- భారీ ఫీజులతో సామాన్య కుటుంబాలపై ఆర్థిక భారం
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని సూచన
- ఫీజుల నియంత్రణ కోసం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడి
- తల్లిదండ్రులు, విద్యావేత్తలు హాజరుకావాలని పిలుపు

-మిగతా2లో



సూర్యుడి అతిపెద్ద రహస్యంపై కీలక ఆధారాలు!

## ఆదిత్య-ఎల్1 అద్భుత పరిశోధన..

- సూర్యుడి కరోనా వేడి రహస్యంపై కీలక ఆధారాలు సేకరించిన ఆదిత్య ఎల్1
- భారత్ తొలి సోలార్ మిషన్ పరిశోధనలో వెల్లడైన కొత్త విషయాలు
- ఉపరితలం కన్నా వాతావరణం కొన్ని మిలియన్ డిగ్రీలు వేడిగా ఉండటానికి కారణాలపై అధ్యయనం
- సౌర తుఫాన్ల తర్వాత శక్తి ఎలా భర్తీ అవుతుందో వివరించిన భారత శాస్త్రవేత్తలు
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ పరిశోధకుల అధ్యయనంలో వెల్లడి

-మిగతా2లో

## నిబంధనల ప్రకారమే శ్రీశైలం నీటి వినియోగం

- ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య 66:34 నిష్పత్తిలోనే నీటి పంపకాలు జరగాలన్న నిమ్మల
- ఏపీ అభ్యంతరాలను ఇప్పటికే జీఆర్ఎమ్‌బీ దృష్టికి తీసుకెళ్లామని వెల్లడి
- నిబంధనల ప్రకారమే రెండు రాష్ట్రాలు వ్యవహరించాలన్న నిమ్మల

-మిగతా2లో



## సెప్టెంబరులో భారత్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్!



- బ్రిక్స్ సదస్సుకు హాజరయ్యే అవకాశాలు
- ఇటీవలే భారత్‌కు వచ్చిన ఇరాన్ విదేశాంగ మంత్రి
- పశ్చిమాసియా భద్రతలో భారత్ మరింత కీలక పాత్ర పోషించగలదని వ్యాఖ్య
- ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ భారత పర్యటనకు ప్రాధాన్యం

-మిగతా2లో

## నీరే మాకు ఆధారం.. భారత్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకుంటాం

- సింధు నదీ జలాల వివాదంపై షెహబాజ్ షరీఫ్ ఘాటు వ్యాఖ్యలు
- పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటే తమ దేశం సహించదని వ్యాఖ్య
- తమ నీటి హక్కుల కోసం అన్ని వేదికలపై పోరాడుతామని హెచ్చరిక

-మిగతా2లో



# ఎడిటర్ వ్యూ

## అసెంబ్లీ సమావేశాల్లో కూటమి కౌంటర్ ఎటాక్

ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ , వైసీపీల మధ్య నిత్యం హోరాహోరీ పోరు జరుగుతుంటుంది. ఇక ఈ నెల 17వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో మండలిలో వైసీపీ అధికార పార్టీని ఇరుకున పెట్టే ప్రయత్నం చేసేందుకు సిద్ధమవుతుండగా, అధికార పార్టీ అందుకు కౌంటర్ స్కెచ్ వేసింది. ప్రత్యర్థుల నోళ్లు తెరవకుండా చేయాలని టీడీపీ సిద్ధమవుతుంది. ఇందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు దిశానిర్దేశం చేశారు. వారు ఒకటంటే.. వీరు పది మాటలతో విరుచుకుపడాలని భావిస్తున్నారు. అందుకే అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీపై ఎదురు దాడి చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు కనిపిస్తుంది.

**మెగా డీఎస్సీపై నిరసనలు...**

గత కొన్నిరోజులుగా అధికార పార్టీపై వైసీపీ ఆందోళనలను, నిరసనలను రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టింది. మెగా డీఎస్సీలో అవకతవకలు జరిగాయని, అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా అనర్హులకు, తమకు అనుకూలురైన వారికి ఉద్యోగాలు కట్టబెట్టారని, స్పోర్ట్స్ కోటాలో వారిని తెచ్చి అర్హులైన నిరుద్యోగులను అన్యాయం చేశాని ఆరపిస్తుంది. జీవోను తెచ్చి మళ్లీ ఉద్యోగాల భర్తీ తర్వాత ఆ జీవోను తొలగించిందని వైసీపీ ప్రధాన ఆరోపణ. మెగా డీఎస్సీ అవకతవకలపై నిరసనలు, ఆందోళనలతో పాటు ర్యాలీలను కూడా నిర్వహించింది. మెగా డీఎస్సీలో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని, అలాగే మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలన్న డిమాండ్ తో ఈ ఆందోళనలను చేస్తూ ప్రభుత్వాన్ని, టీడీపీని వైసీపీ ఇరుకున పెట్టే ప్రయత్నం చేసింది. మండలిలోనూ మెగా డీఎస్సీపై చర్చ జరగాలని పట్టుబట్టనుంది.

**ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో ...**

అయితే అధికార టీడీపీ వైసీపీకి కౌంటర్ అటాక్ చేయడానికి సిద్ధమయింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఎదురుదాడికి టీడీపీ సిద్ధమవుతుంది. ఈ మేరకు చంద్రబాబు మంత్రులకు హితబోధ చేశారు. ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో జవాబుపత్రాల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయంటూ ఇప్పటికే కూటమి ప్రభుత్వం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. ఈ కేసులో కొందరిని అరెస్ట్ చేసి విచారణ చేసింది. తమవారికి ఉద్యోగాలు ఇప్పించుకునేందుకు అర్హులను బలిచేశారని టీడీపీ ఆరోపణలకు దిగనుంది. రేపు జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ హయాంలోని ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అవకతవకలపై వ్యవహారంపై చర్చించేందుకు సిద్ధమవుతుంది. సిట్ నివేదికపై కోర్టు నిర్ణయం తర్వాత చూద్దామని, ముందుగా అవకతవకలపై చర్చ జరపాలని మాత్రం టీడీపీ స్కెచ్ వేసింది. దీంతో మండలి, శాసనసభల సమావేశాలు హాట్ హాట్ గా సాగనున్నాయి.

## ఆదిత్య-ఎల్1 అద్భుత పరిశోధన..

భారత అంతరిక్ష పరిశోధనలో ప్రతిష్ఠాత్మకమైన ఆదిత్య-ఎల్1 సౌర యాత్ర అద్భుతమైన ఫలితాలను అందిస్తోంది. సూర్యుడికి సంబంధించి దశాబ్దాలుగా అంతుచిక్కని ఓ అతిపెద్ద రహస్యాన్ని ఛేదించే దిశగా కీలక సమాచారాన్ని భారత శాస్త్రవేత్తలు కనుగొన్నారు. సూర్యుడి ఉపరితలం కన్నా దాని బాహ్య వాతావరణం (కరోనా) మిలియన్ల డిగ్రీల మేర అత్యంత వేడిగా ఎందుకు ఉంటుందనే మిస్టరీపై ఈ పరిశోధన కొత్త విషయాలను తెరపైకి తెచ్చింది. భారత్ మొట్టమొదటిసారిగా సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ప్రయోగించిన ఆదిత్య-ఎల్1 నుంచి అందిన డేటాను విశ్లేషించిన శాస్త్రవేత్తలు ఈ వివరాలను వెల్లడించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ)కు చెందిన ప్రొఫెసర్ ఆర్. రమేశ్ నేతృత్వంలోని బృందం చేసిన ఈ అధ్యయన వివరాలు ప్రఖ్యాత 'ఆస్ట్రోఫిజికల్ జర్నల్ లెటర్స్'లో ప్రచురితమయ్యాయి. శాస్త్రవేత్తలను ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న ప్రశ్న.. సూర్యుడి ఉష్ణోగ్రత తీరు. సూర్యుడి కేంద్రంలో దాదాపు 1.5 కోట్ల డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుంది. కానీ, మన కంటికి కనిపించే ఉపరితలం (ఫొటోస్ఫియర్) వద్ద కేవలం 5,500 డిగ్రీలు మాత్రమే ఉంటుంది. ఆశ్చర్యకరంగా, ఉపరితలానికి ఎంతో దూరంలో ఉండే బాహ్య వాతావరణమైన కరోనాలో ఉష్ణోగ్రత సుమారు 20 లక్షల డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. కొన్నిసార్లు ఇది ఏకంగా 4 కోట్ల డిగ్రీలకు కూడా చేరుకుంటుంది. వేడి పుట్టే కేంద్రం నుంచి దూరంగా వెళ్లేకొద్దీ ఉష్ణోగ్రత తగ్గాల్సింది పోయి, ఇలా విపరీతంగా పెరగడం భౌతిక శాస్త్ర నిబంధనలకు విరుద్ధంగా అనిపించడంతో ఇది సౌర శాస్త్రంలో ఓ పెద్ద మిస్టరీగా మిగిలిపోయింది. సూర్యుడి నుంచి వెలువడే సౌర జ్వాలలు (సోలార్ ఫ్లేర్స్), కరోనల్ మాస్ ఎజెక్షన్స్ (సీఎంఈ) వంటి తీవ్రమైన సౌర తుపానులకు కరోనానే పుట్టినిల్లు. ఈ ప్రక్రియలో సూర్యుడు భారీ పరిమాణంలో శక్తిని, ఆవేశపూరిత కణాలను అంతరిక్షంలోకి విడుదల చేస్తాడు. దీనివల్ల భూమిపై అరోరాల వంటి అందమైన దృశ్యాలు ఏర్పడినప్పటికీ.. పవర్ గ్రిడ్లు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, నావిగేషన్ వ్యవస్థలు, శాటిలైట్లపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ప్రొఫెసర్ రమేశ్ ప్రకారం, సూర్యుడు సాధారణంగా తక్కువ చురుకుగా ఉన్నప్పుడు రోజుకు రెండు నుంచి మూడు సీఎంఈలను విడుదల చేస్తాడు. అదే 11 ఏళ్ల సౌర చక్రంలో గరిష్ఠ స్థాయిలో ఉన్నప్పుడు రోజుకు పదికి పైగా తుపానులను సృష్టిస్తాడు. ఈ క్రమంలో నిరంతరం శక్తిని కోల్పోతున్నప్పటికీ, కరోనా తన అత్యధిక ఉష్ణోగ్రతను ఎలా నిలబెట్టుకోగలుగుతుందనేది శాస్త్రవేత్తలకు అంతుబట్టలేదు. ఒకవేళ ఆ కోల్పోయిన శక్తి తిరిగి భర్తీ కాకపోతే, సూర్యుడు క్రమంగా చల్లబడిపోయి, సౌర వ్యవస్థ మొత్తం ప్రభావితమయ్యేది. ఆదిత్య-ఎల్1 అందించిన డేటా, ఈ శక్తిని కరోనా ఎలా తిరిగి పొందుతుందో వివరిస్తోంది. సౌర తుపానుల ద్వారా శక్తిని కోల్పోయినప్పటికీ, కొన్ని ప్రత్యేక ప్రక్రియల ద్వారా కరోనా తన ఉష్ణోగ్రతను పునరుద్ధరించుకుంటుందని భారత శాస్త్రవేత్తలు తమ అధ్యయనంలో తేల్చారు. ఈ ఆవిష్కరణ సౌర భౌతిక శాస్త్రంలో ఒక మైలురాయిగా నిలవడమే కాకుండా, భూమిపై సాంకేతిక వ్యవస్థలను ప్రభావితం చేసే సౌర తుపానులను మరింత కచ్చితంగా అంచనా వేయడానికి దోహదపడుతుంది.

## 22 కి.మీ. రోడ్డుకు రూ. 1,519 కోట్ల ఖర్చు చూపిస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

విధంగా కిలోమీటర్ రోడ్డుకు రూ. 180 కోట్లు ఖర్చు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు సరైన న్యాయం జరగలేదని, కమీషన్ల కోసమే అంచనాల బడ్జెట్‌ను పెంచుకుంటూ పోతున్నారని మండిపడ్డారు.

# డేటా సెంటర్లకు నీటి సరఫరాపై అది దుష్ప్రచారం మాత్రమే...

రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్లకు భారీగా నీటిని కేటాయిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. అది కేవలం దుష్ప్రచారమేనని, డేటా సెంటర్ల పూర్తిస్థాయి అవసరాలకు కేవలం 3.5 టీఎంసీల నీరు మాత్రమే సరిపోతుందని స్పష్టం చేశారు. ఈ వాస్తవాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అపోహలను తొలగించాలని ఆయన అధికారులను ఆదేశించారు.
రాష్ట్రంలో నెలకొన్న లోటు వర్షపాతం పరిస్థితుల దృష్ట్యా, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకే ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. నేడు సచివాలయంలో జలవనరుల శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాటర్ మూవ్‌మెంట్ ప్లాన్‌కు అనుగుణంగానే నీటి నిర్వహణ చేపట్టాలని, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి నిల్వలతో పాటు భూగర్భ జలాలను అత్యంత సమర్థంగా వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు. ఈ సందర్భంగా పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటివరకు 89.9 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. ఇటీవల గోదావరికి 14 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కొనసాగించామని తెలిపారు.
దీనిపై స్పందించిన సీఎం, ప్రాజెక్టు సమీపంలోని గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల మనోభావాలను గౌరవించాలని ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి విశాఖపట్నం వరకు ఎడమ కాలువ పనులను పూర్తి చేయాలని గడువు విధించారు. పోలవరం కుడి, ఎడమ కాలువలకు మంచి పేర్లను సూచించాలని కోరారు. ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రస్తుత సీజన్‌లో ఆరుతడి పంటలు సాగు చేయవద్దని రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. భూగర్భ జలాలు పెంచేందుకు 'జలధార-జలహారతి' కార్యక్రమాలను కొనసాగించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రాధాన్యతగా గుర్తించిన 36 ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు, నిర్వాసితుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా, అన్నమయ్య ప్రాజెక్టు దిగువన ఉన్న ఆయకట్టుకు నీరందించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ (ఇంజినీర్ ఇన్ చీఫ్), వివిధ ప్రాజెక్టుల సీఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సెప్టెంబరులో భారత్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్!

ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సెప్టెంబరులో భారత్‌కు రానున్నట్లు సమాచారం. ఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సులో ఆయన పాల్గొననున్నట్లు ఏఎన్ఐ వార్తాసంస్థ వెల్లడించింది. 2026లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన భారత్.. 18వ శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సు 'బిల్డింగ్ ఫర్ రెసిలియన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ' అనే అజెండాతో సాగనుంది. 2026 ఆరంభంలో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ నుంచి భారత్ స్వీకరించింది.
పెజెష్కియాన్ పర్యటనకు మరో ప్రాధాన్యం ఉంది. 2024 అక్టోబరులో రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ప్రాంతీయ పరిణామాలపై ఇరువురు నేతలు చర్చించారు.
ఇరాన్ 2024లో బ్రిక్స్‌లో పూర్తిస్థాయి సభ్యత్వం పొందింది. అదే సమయంలో ఈజిప్ట్, ఇథియోపియా, యూఏఈ కూడా కూటమిలో చేరాయి. 2025లో ఇండోనేషియా సభ్యత్వం పొందడంతో బ్రిక్స్ పూర్తిస్థాయి సభ్యుల సంఖ్య 11కి చేరింది. ఇటీవలే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి భారత్‌కు వచ్చారు. బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఆయన.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడంలో భారత్ మరింత కీలక పాత్ర పోషించగలదని చెప్పారు. అవసరమైతే భారత్ చేపట్టే నిర్మాణాత్మక ప్రయత్నాలను స్వాగతిస్తామని స్పష్టం చేశారు.
హర్మూజ్ జలసంధిలో వాణిజ్య భద్రతకు ఇరాన్ కట్టుబడి ఉంటుందని అరాఘ్చి తెలిపారు. సైనిక పరిష్కారం కంటే చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడమే మార్గమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ భారత్ పర్యటనకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

# నిబంధనల ప్రకారమే శ్రీశైలం నీటి వినియోగం

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలపై ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. నిబంధనలకు లోబడే ఆంధ్రప్రదేశ్ శ్రీశైలం నీటిని వినియోగించుకుంటోందని ఆయన స్పష్టం చేశారు.
రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల సమస్యలను పరిష్కరించుకోవడానికి గోదావరి నదీ యాజమాన్య బోర్డు (+=వీదీ), కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (ఖ=వీదీ) సమావేశాలు ఎంతో కీలకమని మంత్రి పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య 66:34 నిష్పత్తిలోనే నీటి పంపకాలు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ వైపు నుంచి ఉన్న అభ్యంతరాలను
ఇప్పటికే జీఆర్ఎమ్‌బీ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. జీఆర్ఎంబీ నిబంధనల ప్రకారమే రెండు రాష్ట్రాలు పరస్పరం వ్యవహరించాలని సూచించారు. ఇదే క్రమంలో గోదావరి - కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టుపై కూడా ఆయన మాట్లాడారు. ఈ అనుసంధానానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని అన్నారు.

# హద్దులు దాటొద్దు, భాష జాగ్రత్త!

-మొదటిపేజీ తరువాయి

పార్టీ నేతలు, జనసైనికులు, వీర మహిళలు పోస్టులు పెట్టేటప్పుడు, వివిధ అంశాలపై స్పందించేటప్పుడు భాష విషయంలో సంయమనం పాటించాలని, పరిధి దాటవద్దని ఆయన స్పష్టంగా దిశానిర్దేశం చేశారు. అనవసర విషయాలపై ఇష్టానుసారం మాట్లాడటం, అసభ్య పదజాలం ఉపయోగించడం సరికాదని స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.
ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో, ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న తరుణంలో పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగకుండా వ్యవహరించాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియాలో మాట్లాడే సమయంలో పార్టీ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

**జనసేన శ్రేణులు పాటించాల్సిన 9 మార్గదర్శకాలు:**

1. వ్యక్తిగత విషయాలు, వ్యక్తిగత దూషణల జోలికి వెళ్లవద్దు.
2. పార్టీల సిద్ధాంతాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా స్పందించాలి.
3. ఏదైనా విషయం మీద మాట్లాడే సమయంలో ఆవేశాలకు లోను కావద్దు. అసభ్య పదజాలాన్ని వాడవద్దు.
4. మహిళలను గౌరవించి మాట్లాడాలి.
5. పార్టీ అంతర్గత అంశాల పట్ల సోషల్ మీడియా వేదికగా ఇష్టానుసారం మాట్లాడరాదు. పార్టీ భావజాలాన్ని కించపరిచేలా మాట్లాడే వారిని పార్టీ ఉపేక్షించదు.
6. పార్టీ క్రమశిక్షణకి విఘాతం కలిగించేలా, జనసైనికుల్ని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండండి. వారి ప్రభావానికి లోను కావొద్దు.
7. కూటమి ప్రభుత్వ స్ఫూర్తిని నిలబెట్టేలా మాట్లాడాలి.
8. రాజకీయ శత్రువుల సోషల్ మీడియా ప్రచార వలలో పడొద్దు. పార్టీలో అంతర్గత విభేదాలు సృష్టించే కుట్రలను తిప్పికొట్టాలి.
9. పార్టీ అభ్యున్నతి, పార్టీ కోసం కష్టించి పనిచేసే జన సైనికులు, వీర మహిళల సంక్షేమం ఎల్లప్పుడూ అధ్యక్షుల వారి దృష్టిలో ఉంటుంది. సోషల్ మీడియాలో రకరకాల విష ప్రచారాలను తిప్పి కొట్టండి.

రాజకీయ ప్రత్యర్థులు సోషల్ మీడియా ద్వారా పార్టీలో అంతర్గత విభేదాలు సృష్టించేందుకు చేసే ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి కుట్రలను తిప్పికొట్టాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. పార్టీ క్రమశిక్షణే అత్యంత కీలకమని, దానికి విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఈ ప్రకటన ద్వారా పార్టీ అధిష్ఠానం గట్టి హెచ్చరికలు పంపింది. ఇటీవల ఒంగోలులో టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, జనసేన నేత బాలినేని శ్రీనివాసరెడ్డిల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం నడిచిన నేపథ్యంలో, పవన్ కల్యాణ్ తాజా మార్గదర్శకాలు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## స్కూల్ ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలి

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల పెంపుపై విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతున్నాయని ఆరోపించారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఈ భారం పడుతోందని పేర్కొన్నారు. ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన వీడియోలో ఆయన ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తారు. నాణ్యమైన విద్య అందక పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపలేని పరిస్థితి ఉందన్నారు. మరోవైపు ప్రైవేట్ స్కూళ్లలో భారీ ఫీజులతో కుటుంబాల నెలవారీ బడ్జెట్ తలకిందులవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడిచినా ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందించలేకపోవడం బాధాకరమన్నారు. ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణకు సరైన చట్టం లేకపోవడం వల్లే సమస్య మరింత తీవ్రమవుతోందని విమర్శించారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టం కోసం తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆకునూరి మురళి తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నీరే మాకు ఆధారం.. భారత్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకుంటాం

సింధు నదీ జలాల ఒప్పందం వివాదంపై భారత్‌ను ఉద్దేశించి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌కు నీరే ప్రధానమైన జీవనాధారమని, నదీ జలాల విషయంలో తమ దేశానికి వర్తించే హక్కులపై రాజీ పడే ప్రసక్తి లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ... సింధు నదీ జలాల ఒప్పందంలో మార్పులు చేయడం కానీ, పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం లేదా డైవర్ట్ చేయడం కానీ చేస్తే దాన్ని తమ దేశం ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు. తమకు 'నీరే రెడ్ లైన్' అని, ఈ విషయంలో భారత్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.
పహల్‌గామ్ ఉగ్రదాడి అనంతరం భారతదేశం సింధు నదీ జలాల ఒప్పందాన్ని సవరించాలని లేదా పునఃసమీక్షించాలని కోరుతూ పాకిస్థాన్‌కు నోటీసులు పంపిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 60 ఏళ్ల నాటి ఈ ఒప్పందంలో మార్పులు తెచ్చేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలను పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమ నీటి హక్కులను కాపాడుకోవడానికి దౌత్యపరంగా, చట్టపరంగా అన్ని వేదికలపైనా పోరాడతామని షరీఫ్ పేర్కొన్నారు.ం

## 58 ఆధునిక అగ్నిమాపక వాహనాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు..

- మొదటి పేజి తరువాయి

ఈ వాహనాలను 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేశారు.
అగ్నిమాపక శాఖను ఆధునికీకరించేందుకు ప్రభుత్వం మొత్తం మూడు దశల్లో రూ.252.86 కోట్లతో ప్రణాళికను అమలు చేస్తోంది. తొలి దశలో భాగంగా ఇప్పటికే రూ.33 కోట్లతో 65 వాహనాలను అందుబాటులోకి తీసుకురాగా, తాజా ప్రారంభోత్సవం రెండో దశకు చెందింది. మూడో దశలో మరిన్ని వాహనాలతో పాటు అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయనున్నారు. వాహనాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త ఫైర్ స్టేషన్ల నిర్మాణం, 36 పాత స్టేషన్ల ఆధునికీకరణ పనులు కూడా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు వాహనాల పనితీరు, ప్రత్యేకతలను ముఖ్యమంత్రికి వివరించారు. ప్రమాదాలకు త్వరితగతిన స్పందించి, ప్రాణ, ఆస్తినష్టాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ ఆధునికీకరణ చేపట్టినట్లు వారు తెలిపారు.

# గంజాయి మత్తు..
# యువత చిత్తు..!



**మార్కాపురంలో యువతను చుట్టుముట్టుతున్న మత్తు**

**-గంజాయి దందా ఆగేనా?**

**-మత్తు మాయలో యువత**

**-చాక్లెట్ ప్యాకెట్ల చాటున గంజాయి సరఫరా**

**-పట్టణ శివారు ప్రాంతాలలో జోరుగా విక్రయాలు**

**-స్వాతంత్ర దినోత్సవం రోజు మద్యం బంద్..గంజాయికి డిమాండ్**

**-నిఘా పెంచి కట్టడి చేయాలని డిమాండ్**

**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 14**

మార్కాపురం పట్టణంలో గంజాయి విక్రయాలు, వినియోగం రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. గుంటూరు నుండి రైళ్లు, బైకుల ద్వారా గంజాయి సప్లై అవుతుండగా, చాక్లెట్, చిన్న ప్యాకెట్ల రూపంలో యువతకు విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత 6 నెలలుగా ఈ సమస్య మరింత తీవ్రమైందని పట్టణ వాసులు అంటున్నారు.

**కళాశాలలు, కాలనీల్లో గంజాయి బ్యాచ్‌ల హల్‌చల్ ..**

ఎస్‌వికెపి కళాశాల పరిసర ప్రాంతం, పూల సుబ్బయ్య కాలనీ, రైల్వే స్టేషన్ వెనుక ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు, వినియోగం అధికంగా ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. సాయంత్రం 6 గంటల తర్వాత యువకులు గుంపులుగా చేరి బహిరంగంగా గంజాయి సేవిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**చిన్న ప్యాకెట్లు, చాక్లెట్ రూపంలో విక్రయాలు..:** పోలీసుల కంటపడకుండా ఉండేందుకు గంజాయిని 50 రూపాయలు, 100 రూపాయల చిన్న చిన్న ప్యాకెట్లు, చాక్లెట్ కవర్ల రూపంలో విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కళాశాల విద్యార్థులు, 18-25 వయసు యువతనే లక్ష్యంగా చేసుకుని ఈ అమ్మకాలు సాగుతున్నాయని సమాచారం.

**స్వాతంత్ర దినోత్సవం రోజు మద్యం బంద్ - గంజాయికి క్రేజ్ పెరిగిందా..?..:** నేడు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం కావడంతో పట్టణంలోని మద్యం దుకాణాలు మూతపడ్డాయి. దీంతో మత్తుకు అలవాటు పడిన కొంతమంది యువత గంజాయి వైపు మొగ్గు చూపుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. "ఈ రోజు మందు దొరకదు కాబట్టి గంజాయే దిక్కు" అంటూ సోషల్ మీడియాలో, కాలనీల్లో చర్చ జరుగుతోంది. పండుగ రోజుల్లో ఈ తరహా వినియోగం మరింత పెరుగుతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

**రాజకీయ అండ ఉందనే ప్రచారం...**

గంజాయి అమ్మకాలు చేస్తున్న వారికి కొంతమంది చిన్నస్థాయి రాజకీయ నాయకుల సపోర్ట్ ఉందనే ప్రచారం పట్టణంలో జోరుగా సాగుతోంది. పెద్ద చేపలు పట్టుబడటం లేదు, చిన్నవారిని మాత్రమే పట్టుకుంటున్నారు అని ఓ స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశారు.

**ర్యాష్ డ్రైవింగ్, గొడవలతో ప్రజలు భయాందోళన..**

గంజాయి సేవించిన యువకులు ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. బస్టాండ్, మెయిన్ రోడ్డులో వాహనదారులు, పాదచారులను ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి. మహిళలు, విద్యార్థులు సాయంత్రం బయటకు రావాలంటే భయపడుతున్న పరిస్థితి.

**పోలీసులు, స్పెషల్ బ్రాంచ్ మౌనం..**

ఈ వ్యవహారం స్థానిక పోలీసులకు తెలిసినా ఎలాంటి చర్యలు లేవనే ఆరోపణలు ఉన్నాయి. స్పెషల్ బ్రాంచ్ పోలీసులు కూడా నిఘా పెట్టడం లేదని విమర్శలు వస్తున్నాయి. కంప్లైంట్ ఇచ్చినా పట్టించుకోవడం లేదు అని మరో కాలనీ వాసి అన్నారు.

**తల్లిదండ్రులు, విద్యార్థుల ఆందోళన..**

ఈ వ్యవహారం వల్ల కళాశాలల్లో చదువు దెబ్బతింటుందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మా పిల్లలు కాలేజీకి వెళ్తున్నారా, ఎక్కడికి వెళ్తున్నారో అర్థం కావడం లేదు అని ఓ తల్లి కన్నీరు పెట్టుకున్నారు.

**కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్..**

ఇప్పటికైనా పోలీసు శాఖ, స్పెషల్ బ్రాంచ్ అధికారులు స్పందించి గంజాయి సరఫరాను అరికట్టాలి. కళాశాలలు, కాలనీల చుట్టూ ప్రత్యేక నిఘా, ఆకస్మిక తనిఖీలు చేయాలి అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. యువతను మత్తు నుండి కాపాడేందుకు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరుతున్నారు.

# పెన్ పవర్
## MARKAPURAM మార్కాపురం
## మార్కాపురం - ప్రకాశం

## మౌలిక వసతులకు ప్రాధాన్యత -ఎమ్మెల్యే ఇంటూరి

**-కందుకూరు చుట్టూ వాగులపై బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలు**

**-1.26 కోట్ల తో నిర్మించిన తారురోడ్డు, బ్రిడ్జిని ప్రారంభించిన నాగేశ్వరరావు**





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 14:**

రాకపోకలకు వీలుగా, కందుకూరు పట్టణం చుట్టూ వాగులపై బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి పంపినట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు. దివివారిపాలెం వెళ్లే రోడ్డులో ఆదిఆంధ్రకాలనీ వద్ద ఉప్పువాగుపై 1.10 కోట్లతో నిర్మించిన బ్రిడ్జి, 16.5 లక్షలతో నిర్మించిన తారురోడ్డును గురువారం ఆయన ప్రారంభించారు. పట్టణంలో నుంచి చుట్టుగుంట, ఆనందపురం, కొండముడుసుపాలెం గ్రామాలకు వెళ్లే మార్గాలలో వంతెనలు లేకపోవడం వల్ల, వర్షాల సమయంలో వాగుల వద్ద ప్రయాణాలకు ఇబ్బందిగా ఉంటుందన్నారు. ఆయాచోట్ల వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే నిధులు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. అమృత్ 2.0 పథకం ద్వారా, 30 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలన్నిటికీ రామతీర్థం తాగునీటి సరఫరాకు పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. సుమారు 6 వేల కుళాయి కనెక్షన్లు ఇవ్వబోతున్నామని, 30 ఏళ్ల పాటు తాగునీటి సమస్య ఉండబోదని వివరించారు. గడిచిన రెండు దశాబ్దాలలో కందుకూరు పట్టణ పరిధిలో ఇంత పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండడం పట్ల అన్నివర్గాల ప్రజల్లో చర్చ జరుగుతోందని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే మూడేళ్లలో ఇంకా అనేక మంచి కార్యక్రమాలు చేపట్టి, ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డులలో గెలుపు జెండా ఎగరేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.అనూష, డిఈ గణపతి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పట్టణ మాజీ అధ్యక్షులు కంద్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, వార్డు అధ్యక్షులు చుండూరి మాల్యాద్రి, కోటేశ్వరరావు, అన్నక్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, ప్రధాన కార్యదర్శి దూదిపల్లి అఖిల, నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, నల్లూరి సుబ్బారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 700 అడుగుల జాతీయ జండాతో పేస్ విద్యార్థుల ర్యాలీ - అభినందించిన జిల్లా కలెక్టర్ రాజాబాబు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 14**

విద్యార్థులతో 700 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీని నిర్వహించడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు పేస్ కాలేజీ యాజమాన్యాన్ని అభినందించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి మినీ స్టేడియం వరకు జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ దేశభక్తిని చాటి చెప్పాలని ఆయన అన్నారు. ముఖ్యంగా కాలేజీ విద్యార్థుల్లో దేశభక్తి గురించి దాని యొక్క ప్రాధాన్యత గురించి తెలియజేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి కాలేజీలలో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని తద్వారా యువతలో దేశభక్తి పెంచడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ర్యాలీలో పాల్గొన్న పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ



సమైక్యతను దేశభక్తిని చాటి చెప్పే విధంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతున్నదని ఆయన అన్నారు. స్వాతంత్రానికి ముందు కన్నా స్వాతంత్రం తర్వాత దేశం అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు. సంక్షేమ అభివృద్ధి పథకాలు సజావుగా సాగుతున్నాయని ఆయన అన్నారు. దేశ, విదేశాలలో



ప్రపంచ నలుమూలల స్వాతంత్ర సంబరాలు నిర్వహించుకోవడం గొప్ప విషయం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు, పేస్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా




రవాణా శాఖ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఆటోలతో నిర్వహించిన ర్యాలీను జిల్లా కలెక్టర్ పి రాజబాబు శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిటిసి ఆర్. సుశీల, బ్రేక్ ఇన్స్పెక్టర్ లు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సమయం సమీపిస్తుంది మిత్రమా...
# అందిన కాడికి దోచేయ్..

**మద్యం లైసెన్సు దుకాణాలలో అధిక ధరలకు మద్యం విక్రయాలు**

**అనధికార బార్ అండ్ రెస్టారెంట్లుగా లైసెన్స్ దుకాణాలు**





**సంతమాగులూరు, (బల్లికురవ) పెన్ పవర్, ఆగస్టు 14**

రాష్ట్రంలో ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీ విధానం 2026 సెప్టెంబర్ 30 తో ముగియనుంది. ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలి, గొలుసు దుకాణాలకు చోటు లేకుండా చూడాలి అనే ప్రభుత్వ ఆదేశాలు అందమైన స్లోగన్ల మాదిరిగా ఎక్సైజ్ శాఖ అధికారులకు కనిపిస్తుంటాయి .దీంతో , అద్దంకి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 24 మద్యం దుకాణాలలోనూ, ఒక బార్ అండ్ రెస్టారెంట్ లోను మందుబాబుల జేబులకు భారీగా చిల్లులు పెడుతున్నారు ., పేరుకే లైసెన్సు దుకాణాలు కానీ, అనధికార బార్ అండ్ రెస్టారెంట్లుగా, ప్రభుత్వ మద్యం దుకాణాలు , నిత్యం కళకళలాడుతుంటాయి. వీటికి తోడు అద్దంకిలో ఒంగోలు రోడ్లో మరో అనధికారిక రెస్టారెంట్ కి ఎప్పుడు బిజీగానే ఉంటుంది.దుకాణాలలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ మరింత సొమ్ము చేసుకుంటున్నారు. గురువారం రాత్రి, బల్లికురవలోని మద్యం దుకాణం వద్ద క్వార్టర్ బాటిల్ ఎమ్మార్పీ కంటే అదనంగా రూ 10 ఇవ్వమనడంతో వినియోగదారుడు కౌంటర్లో ఉన్న వ్యక్తిని బిల్లు ఇవ్వమన్నాడు. బిల్లు ఇచ్చేందుకు నిరాకరించడంతో, మద్యం ప్రియలకు, లైసెన్సు దారునికి కి మధ్య గొడవ ఆరంభమైంది. లైసెన్సుదారులు ఒక వర్గం, మద్యం ప్రియులు ఒక వర్గంగా విడిపోయి ఘర్షణ వాతావరణాన్ని సృష్టించారు. ఒక దశలో చేతులు చేతులు కలిసే వరకు వెళ్ళింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టం వచ్చినట్లు గ్రామాలలో కొలువు దీరిన గొలుసు దుకాణాలు మద్యం ప్రియులను మైకంలో ముంచేత్తుతుంటే, ఒక్కొక్క గొలుసు దుకాణానికి రూ 5,000 వసూలు చేస్తూ, ఎక్సైజ్ పోలీసు సిబ్బంది ధనం మత్తులో మునిగితేలుతున్నారు. అనధికారిక విక్రయాలు ఎంత పెరిగితే అంత ఆదాయం సమకూర్తుంది ఎక్సైజ్ పోలీస్ సిబ్బందికి. ప్రతి లైసెన్స్ దుకాణంలోనూ అంతర్గతంగా గొలుసు దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ ఐదు నుండి 10 వరకు గొలుసు దుకాణాలు కొనసాగుతున్నాయి .ఎవరికి ఇష్టం వచ్చినట్లుగా వారు మద్యం ప్రియులను నిలువునా దోచుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలు మాత్రం కేవలం కాగితాలకే పరిమితం అయిపోయాయి. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్న ప్రతి క్యాబినెట్ సమావేశంలోనూ మద్యం గొలుసు దుకాణాలు నిర్వహించేందుకు వీలులేదని కఠిన ఆదేశాలు జారీ చేస్తుంటారు. అవి రాష్ట్రంలోని ఏ ఒక్క అధికారి చెవికి ఎక్కవు. సమయపాలనకు తావు లేదు. 24 గంటలు మద్యం మండల కేంద్రమైన బల్లికురవలో అందుబాటులోనే ఉంటుంది. నియోజకవర్గ కేంద్రమైన అద్దంకి నుండి, బల్లికురవ వరకు ప్రధాన రహదారి వెంట ఉన్న లైసెన్సు దుకాణానికి అనుబంధంగా కొనసాగే గొలుసు దుకాణంలో ఉదయం 5 గంటల నుండి మద్యం విక్రయాలు ఆరంభమవుతాయి. అక్కడే తిష్ట వేసి మహా దర్జాగా మందు బాబులు జోరు మీద ఉంటారు. ఇవేమీ ఎక్సైజ్ అధికారులకు కనిపించవు.. ఎందుకంటే సమయం సమీపిస్తుంది కదా.. సెప్టెంబర్ 30..ఎక్సైజ్ సిబ్బంది అత్యుత్సాహం బుధవారం రాత్రి ఓ చిరు దుకాణంలో అద్దంకి నుండి వచ్చిన ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారు. మహిళ చేతిలోని సెల్ ఫోన్ లాక్కొని, దుర్భాషలాడుతూ నానా యాగి సృష్టించారు. సిబ్బంది , అత్యుత్సాహంతో హోటల్లోని మహిళ కింద పడిపోయింది. కళ్ళ ముందే గొలుసు దుకాణాల లో మద్యం విక్రయాలు కొనసాగుతున్న, కళ్లకు మామూళ్ల పొరలు కమ్మిన ఎక్సైజ్ సిబ్బంది చిరు దుకాణం పై తమ ప్రతాపం చూపటం పట్ల తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నుండి నెల నెల జీతాలు తీసుకున్నందుకు కనీసం ఒక్క రోజైనా నిజాయితీగా విధి నిర్వహణలో పాలుపంచుకున్న సందర్భాలు ఉంటాయంటే ప్రశ్నార్థకమే. వచ్చే నెల 30తో ఎక్సైజ్ పాలసీ ముగియను ఉండటంతో సిబ్బంది ధన దాహం వెర్రి తలలు వేస్తోంది.




# విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

## సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ రామకృష్ణ



**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 14**

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగవచ్చనిసీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తాత్కాలిక కార్యదర్శి సి.హెచ్. రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఒంగోలు పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో శుక్రవారం విద్యార్థులకు పదవుల అప్పగింత, బాధ్యతల బదిలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తాత్కాలిక కార్యదర్శి సి.హెచ్. రామకృష్ణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. విద్యార్థులు తమకు అప్పగించిన పదవులను కేవలం గౌరవంగా కాకుండా బాధ్యతగా భావించి, క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ కేంద్రీయ విద్యాలయం ఆవరణలో సి.హెచ్. రామకృష్ణ మొక్కలు నాటారు. విద్యార్థులు కూడా మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని, పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టి. కిషోర్ బాబు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మనీష్ కుమార్, ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# చీటీతో వీడిన చిక్కుముడి.. ఇద్దరికీ దక్కిన పీఠం ఉత్కంఠకు తెర

## గిద్దలూరు అమ్మవారిశాల అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవం




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 14**

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి (ఆర్యవైశ్య సంఘం) దేవస్థాన అధ్యక్ష పదవి ఎంపిక ఏకగ్రీవంగా ముగిసింది. పెద్దల సమక్షంలో, అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన 'ధర్మ చీటీల' ప్రక్రియ ద్వారా రాబోయే రెండేళ్ల పాలకమండలికి దారి సుగమమైంది. అధ్యక్ష పదవికి పోటీపడిన కోటా శ్రీనివాసులు, పరుచూరు వెంకట నాగేశ్వర రావుల సమక్షంలో సంఘ నాయకులు, పెద్దలు ధర్మ చీటీలు వేశారు. ఈ ఎంపిక ప్రకారం 2026-2027 సంవత్సర కాలానికి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన అధ్యక్షుడిగా కోటా శ్రీనివాసులు, 2027- 2028 సంవత్సర కాలానికి పరుచూరు వెంకట నాగేశ్వర రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వివాదాలకు తావులేకుండా అమ్మవారి సన్నిధిలోనే దైవసాక్షిగా ఈ నిర్ణయం తీసుకోవడంపై ఆర్యవైశ్య సంఘ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో దేవస్థాన అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన వారు తెలిపారు.

# శ్రీ నాగమయ్య అభయ గణపతి సీతల పరమేశ్వరి దేవస్థానంలో ముత్తుముల ప్రత్యేక పూజలు





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 14**

గిద్దలూరు పట్టణంలోని రేడియో భావి సెంటర్‌లో ఉన్న శ్రీ నాగమయ్య అభయ గణపతి సీతల పరమేశ్వరి (బొడ్రాయి) దేవస్థానం 10వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని హోమగుండంలో గంధం , నవధాన్యాలు సుగన్ధద్రవ్యాలను సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు ఆశీర్వచనాలు అందజేశారు దేవస్థానం వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను ధుశాలువ శ, పూలమలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గిద్దలూరు మండలం ప్రముఖులు, పట్టణ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్, దామచర్ల విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 14**

జరుగుమల్లి మండలం దావగూడూరు గ్రామంలో ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు యువత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి , ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య , దర్శి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ లతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు నటనలో నే కాకుండా, పేదవారికి కూడు గూడు ఏర్పరిచి వారి హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయాడని అన్నారు. మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు కొండేపి



నియోజకవర్గానికి అనేక సేవలందించి కొండేపి నియోజకవర్గ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని, నిరాడంబరతకు,నేటి రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శప్రాయుడని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను ఘనంగా సన్మానించారు. అంతకుముందు గ్రామంలో విగ్రహావిష్కరణకు వచ్చిన నాయకులను



భారీగా ఊరేగింపు నిర్వహించుకుంటూ తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకూరి రవిబాబు, బెల్లం జయంత్ బాబు, స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నక్షత్రలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

## -కొత్త అడుగులు.. కొత్త ఆశలు..

## -విజయవంతమైన భవిష్యత్తుకు నాంది






**కందుకూరు పెన్ పవర్ ఆగస్టు 14**

నక్షత్ర ఐఐటి జేఈఈ అకాడమీలో ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థుల్లో స్నేహభావం, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా కార్యక్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ వేడుకలకు కందుకూరు కోర్టు సీనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ ఆఫీసర్ కె.కె.వి. బులి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజం, చట్టం, తమ హక్కులు, బాధ్యతలు, నైతిక విలువలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే పలు చట్టపరమైన అంశాలు, సెక్షన్లను సరళమైన రీతిలో వివరించి అవగాహన కల్పించారు.

**మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు**

కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు సందేశం ఇచ్చారు. భవిష్యత్తును బాధ్యతగా తీర్చిదిద్దుకోవడంతో పాటు ప్రకృతిని కూడా సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.అకాడమీ డైరెక్టర్ పి. శ్రీనివాసులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ విద్యార్థులు నూతనంగా చేరిన జూనియర్ విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

ఫ్రెషర్స్ డే సందర్భంగా సీనియర్, జూనియర్ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, వినోద కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభ, ఉత్సాహం, సృజనాత్మకతకు ఈ వేడుకలు చక్కటి వేదికగా నిలిచాయి. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు క్రమశిక్షణ, విలువలు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించడమే తమ లక్ష్యమని అకాడమీ యాజమాన్యం పేర్కొంది. నక్షత్రలో ప్రతి విద్యార్థి ఒక విజేతగా ఎదగాలి అనే సంకల్పంతో విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, సీనియర్, జూనియర్ విద్యార్థులను అకాడమీ యాజమాన్యం అభినందించింది.

# ప్రకాశం లో మల్టీనేషనల్ కంపెనీ ఐ-స్పేషియల్ కార్యకలాపాలకు శ్రీకారం



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 14**

చదువుతోపాటే ఉద్యోగ అనుభవాన్ని అందించే మరో కీలక అడుగు ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో పడింది. అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నెదర్లాండ్స్ వంటి దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మల్టీనేషనల్ కంపెనీ ఐ-స్పేషియల్ టెక్నో సొల్యూషన్స్ రాష్ట్రంలో తన కార్యకలాపాల విస్తరణకు ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీని కేంద్రంగా ఎంచుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో తన తొలి బ్రాంచ్ కార్యాలయాన్ని కళాశాల ప్రాంగణంలోనే ఏర్పాటు చేయనుంది.ఈ నేపథ్యంలో సంస్థ సీఓఓ బృందం ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో ప్రత్యేకంగా క్యాంపస్ నియామక ప్రక్రియ నిర్వహించింది. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులు రాత పరీక్ష, బృంద చర్చ, వ్యక్తిగత ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 17 మంది విద్యార్థులను ఇంటర్న్లుగా ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థులు కళాశాలలో చదువుకుంటూనే సంస్థ చేపట్టే ఐఓటీ, ఏఐ ఆధారిత ప్రత్యక్ష ప్రాజెక్టుల్లో పనిచేసే అవకాశం పొందనున్నారు. విద్యతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందుతూ స్టైపెండ్ అందుకోనున్నారు. శిక్షణా కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వారికి ప్రతిభ ఆధారంగా ఏడాదికి రూ.7 లక్షల వరకు వేతన ప్యాకేజీతో ఉద్యోగం కల్పించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. దీంతో విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలోనే "చదువుతో పాటు సంపాదన" అనే విధానంలో విద్యను అభ్యసిస్తూ పరిశ్రమ అనుభవాన్ని సొంతం చేసుకునే అవకాశం లభించనుంది.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నెదర్లాండ్స్ వంటి దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న అంతర్జాతీయ సంస్థ ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ ప్రాంగణంలోనే కార్యకలాపాలు ప్రారంభించడం గర్వకారణమన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడంతో పాటు ప్రపంచ స్థాయి పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడమే కళాశాల లక్ష్యమన్నారు. శిక్షణ, స్టైపెండ్, ప్రత్యక్ష ప్రాజెక్టుల అనుభవం, అనంతరం ఉద్యోగ అవకాశం వంటి ప్రయోజనాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమ వృత్తి జీవితాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ప్లేస్‌మెంట్ విభాగం ప్రతినిధులు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించి, ఐ-స్పేషియల్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజలకు ఆరోగ్య భద్రత

## టీడీపీ నియోజకవర్గఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగస్ట్ 14**

పరిస్థితులప్రభావంతో అనారోగ్యానికి గురై ఆర్థిక పరిస్థితి కారణంగా ఇబ్బందులు పడి వైద్యం చేయించుకున్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరమని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 108 మంది కి రూ:1, 42, 90, 667 రూపాయల విలువ చేసే సియంఆర్ యఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణి చేసారు. వివిధ రకాలైన ఆరోగ్య




సమస్యలతో ప్రవేటు వైద్యశాల లో చికిత్సలు పొందిన వీరు, ఎరిక్షన్ బాబు వద్దకు వెళ్ళి చికిత్స కు సంబంధించిన వివరాలు అందించి సహాయం కోరడంతో, ఆయన వీరందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా చేసారు. దీంతో లబ్ధిదారులు చంద్రబాబు నాయుడు,ఎరిక్షన్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి,యం సి హెచ్ మంత్రునాయక్, వేగినాటి శ్రీనివాస్, షేక్ మస్తాన్ వలి, తదితరులు పాల్గొన్నారు.

# వేలాది మంది విద్యార్థిని, విద్యార్థులతో హర్ ఘర్ కా తిరంగా ర్యాలీ

## 250 అడుగుల జాతీయ జెండా

## ఎన్ సి సి క్యాండెంట్ల వాయిద్యాయాలు

## విద్యార్థుల్లో ఉప్పొంగిన దేశభక్తి , నినాదాలతో మారుమ్రోగిన గిద్దలూరు వీధులు

## జెన్ జీ అంటే ఇది ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 14**

గిద్దలూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు నిర్వహించిన "హర్ ఘర్ కా తిరంగా ర్యాలీ" లో ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ వేలాది మంది పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో పాటు గిద్దలూరు నియోజకవర్గం, పట్టణానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా విద్యార్థినిలు జాతీయ జెండాతో చేసిన నృత్యం అందరిని ఎంతగానో ఆకట్టుకుంది అనంతరం జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలతో ర్యాలీ ఉత్సాహం ఉరకలు వేస్తూ సాగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశభక్తి , జాతీయ సమైక్యతను చాటుతూ యువత ముందుకు సాగాలని ఈ దేశ భవిష్యత్తు మీ చేతిలో ఉందని మీరు ఒక లక్ష్యం కలిగి దానిపై శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలన్నారు. జెన్ జి అంటే ఇదే నన్నారు. వికసిత భారత్ కోసం ప్రతి ఒక్కరు పని చేశారు. నాటి త్యాగధనుల స్ఫూర్తితో తో ముందుకు సాగాలన్నారు. ఈ హర్ ఘర్ తిరంగా ర్యాలీ అంతా భారత్ మాతాకీ జై అంటూ దేశభక్తి గేయాలు, నినాదాలతో వీధులు అన్నీ మారు మ్రోగాయి.

# డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆధ్వర్యంలో సత్యాగ్రహ మార్చ్

**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 14**

ఉత్తరాఖండ్ హల్ద్వానీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సభ అనంతరం జరిగిన ఘటనను ఖండిస్తూ శుక్రవారం మార్కాపురంలో కాంగ్రెస్ పార్టీ సత్యాగ్రహ మార్చ్ నిర్వహించింది.ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆధ్వర్యంలో గడియార స్తంభం ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. బిజెపి పాలనలో కుల వివక్ష పెరిగిందని, హల్ద్వానీ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, కటికల శామ్యూల్, షేక్ హుస్సేన్, షేక్ ఇమ్రాన్, షేక్ ఖాసిం వలి తదితరులు పాల్గొన్నారు.



# రామాయపట్నం పోర్టు అంశంలో ధర్నాచేసే అర్హత వైసీపీకి లేదన్న ఎమ్మెల్యే

## మీ ప్రభుత్వంలో నిర్వాసితులను పట్టించుకున్నారా. ? -పునరావాస కాలనీల్లో వసతులు కల్పిస్తున్నది మేమే

## కూటమి ప్రభుత్వంలోనే మూడు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో అభివృద్ధి

## కర్లపాలెంలో పాఠశాల, అంగన్వాడి భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

## 28 కోట్లతో మత్యకారులకు జెట్టి నిర్మాణం ప్రారంభించాం: ఎమ్మెల్యే





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 14:**

రామాయపట్నం పోర్టు కోసం భూములు త్యాగం చేసిన వారిని వైసిపి ప్రభుత్వం సరిగా పట్టించుకోలేదని, వారికి కూటమి ప్రభుత్వంలోనే న్యాయం జరిగిందని, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. గుడ్లూరు మండలం కర్లపాలెం పునరావాస కాలనీలో 1.10 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, 12 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రం భవనాలను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు, నాయకులు, పాఠశాల విద్యార్థులు తొలుత ఎమ్మెల్యే కు మంగళ వాయిద్యాల నడుమ, పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ఆవులవారిపాలెం, మొండివారిపాలెం కాలనీలు ఏర్పాటు చేసినప్పటికీ మౌలిక వసతులను జగన్ ప్రభుత్వం కల్పించలేదని, కాంపౌండ్ వాల్, స్మశానాల అభివృద్ధి, ఇతర పనులను ఈ ప్రభుత్వంలో పూర్తి చేశాం. కర్లపాలెం కాలనీలో అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు. పోర్టుకు భూములు ఇచ్చిన వారి బాగోగులు చూసుకోవటం మా బాధ్యత. వైసీపీ ప్రభుత్వంలో ఆ గ్రామాలను ఖాళీ చేయించి చేతులు దులుపుకున్నారని, కానీ మేము వారికి అండగా నిలబడి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారాన్ని పెంచి ఇప్పించడం జరిగిందన్నారు. వీటికి తోడుగా 28 కోట్లతో జెట్టి నిర్మాణాన్ని ప్రారంభించాం. మత్స్యకారులకు దీనివల్ల చాలా ఉపయోగంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. రామయపట్నం పోర్టు విషయంలో ఏదో జరిగిపోతున్నట్లు వైసిపి వారు ఇటీవల ధర్నాలు చేశారు. అసలు వారికి ఆ అర్హత ఉందా? అధికారంలో ఉన్నప్పుడు పునరావాస కాలనీల గురించి ఎందుకు పట్టించుకోలేదని ఆయన అన్నారు. పేద పిల్లలందరూ చదువుకోవాలన్నదే మా నాయకులు లోకేష్ ఆలోచన. అందుకే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఒక కోటి పదిలక్షలతో రెండంతస్తుల భవనాన్ని నిర్మించాం. అలాగే 12 లక్షలతో అంగన్వాడి భవనాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చాం అని అన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు స్థానిక పాఠశాలను 7వ తరగతి వరకు అప్ గ్రేడ్ చేసేందుకు చర్యలు తీసుకుంటాం. అలాగే క్రీడా పరికరాలతో కూడిన గ్రౌండ్ ఏర్పాటు చేస్తానని, కాలనీలో గ్రామ దేవతల ఆలయాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. మత్స్యకారుల పిల్లలు చక్కగా చదువుకుని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని, రాబోయే నాలుగైదేళ్లలో ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, పరిశ్రమలతో పాటు ఉద్యోగాలు కూడా వస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును అందరూ గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పోర్టు ఈఈ రాము, డిఈ మస్తాన్ రావు, డిప్యూటీ డిఇఓ టి.రవి, ఎంఈఓ లు హరేరామ్, గోవర్ధన్, పాఠశాల హెచ్ఎం మైఖేల్, గ్రామ టిడిపి అధ్యక్షుడు వేముల స్వామి, పార్టీ నాయకులు అట్లా కోటయ్య, చాపల రమణయ్య, బాలాజీ, ఎస్ఎంసి చైర్మన్ వెంకటేశ్వర్లు, ఏఎంసి వైస్ చైర్మన్ పొట్టేళ్ల మురళి, పార్టీ నాయకులు పోలుగంగు కృష్ణ, షేక్ పెదబాబు, మద్దసాని శ్రీను, వెంకటేశ్వర్లు, చిత్తారి మల్లికార్జున, ఉన్నం వెంకటేశ్వర్లు, దామా వెంకటేశ్వర్లు, మేకల మాల్యాద్రి, పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతలో దేశభక్తి భావం ఉప్పొంగేలా..

**- జిల్లా కలెక్టర్ రాజాబాబు**




**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 14**

స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను దేశ సమైక్యతను, దేశభక్తి భావం నేటి యువతకు తెలిపే విధంగా 80 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. రాజబాబు వెల్లడించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పచ్చదనం పెంపొందించడం భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి రాజబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ తదితరులుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల పదో తారీకు నుంచి 15వ తారీకు వరకు 80 వ స్వాతంత్ర దినోత్సవశీ సందర్భంగా పలు కార్యక్రమాలు సెల్ఫీ వీడియోలు తీయడం, వికసిత్ భారత్, తిరంగా ర్యాలీ,వివిధ కార్యక్రమాలను చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగిరే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, జాతీయత భావం, దేశభక్తి భావం సమైక్యతను చాటి చెప్పే విధంగా ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటి చెట్టు పెరిగే విధంగా వారి ఆశయాలకు అనుగుణంగా సాధన చేయాలి అనవసరం ఉందన్నారు. దేశభక్తి భావాలు ప్రతి ఒక్కరిలో ఇనుముడింప చేసే విధంగా స్వయంగా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ మండల స్థాయిలో కూడా పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి వినోద్ కుమార్, సోషల్ ఫారెస్ట్ అధికారి రాజశేఖర్ రావు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు వైఎస్సార్ సీపీకి భారీ షాక్

## గురువారం పీకే పల్లిలో , శుక్రవారం ఎన్ బయనపల్లిలో టీడీపీలోకి భారీగా చేరికలు

## 15 కుటుంబాలకు పైగా టీడీపీలో చేరిక -- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి






**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 14**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గిద్దలూరు మండలంలోని నరవ బయనపల్లె గ్రామానికి చెందిన పలువురు " ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. నరవ బయనపల్లె గ్రామానికి చెందిన బయనపల్లె బాబాయ్ - బూనబోయిన శేఖర్ గారి ఆధ్వర్యంలో పెట్టెల రామ్మోహన్ యాదవ్, శ్రీనివాసులు, చిన్న ఖాదరయ్య , సురేంద్ర, సాయికృష్ణ, శ్రీరాములు, రామాంజనేయులు , బుడతా లక్ష్మయ్య, దగ్గెపోగు పిలిప్ తదితరులు వైసీపీ పార్టీకి చెందిన పలువురు నేతలు కలిపి సుమారుగా 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ సిద్ధాంతాలు, కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో ప్రజలు టీడీపీలో చేరడం పట్ల ఎమ్మెల్యే అశోక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరవ బయనపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పై మునిసిపల్ కమిషనర్ స్పందన - విరాట్ నగర్‌లో పర్యటన

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 14**

ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని 43వ డివిజన్ విరాట్ నగర్ మూడవ లైన్ లో శుక్రవారం కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య పర్యటించారు. తాగునీరు పై వచ్చిన ఫిర్యాదు గురించి ఆ ప్రాంతంలో పర్యటించి స్థానికులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. నగరపాలక సంస్థ అందించే తాగునీరు వాసన వస్తుందని ఫిర్యాదు రావడంతో సంబంధిత ఇంజనీర్లతో మాట్లాడి వెంటనే శుక్రవారం విడుదలైన తాగునీటిని పరీక్షలు నిమిత్తం పంపించారు. తాగునీరు సురక్షితమైనదే అని ఫలితాలు వచ్చాయని అదే విషయాన్ని స్థానికులకు తెలిపారు. స్థానికులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే నగరపాలక సంస్థ ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004252381 నెంబర్ కి ఫోన్ చేసి సమస్యలను తెలపాలన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ ఐసయ్య, ఇన్చార్జ్ ఏ.ఈ. నాగార్జున, సంబంధిత సచివాలయం సిబ్బంది ఉన్నారు.



# నిర్వాసితులకు న్యాయం చేయకుండానే వెలుగొండ ప్రారంభమా?

## రాజకీయ ప్రచారం కోసమే ప్రభుత్వ హడావుడి -సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి. రమాదేవి

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 14**




మూడు దశాబ్దాల నిరీక్షణ తర్వాత వెలుగొండ ప్రాజెక్టు పూర్తికావడం ఆనందించాల్సిన విషయమే అయినప్పటికీ, ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేసిన వేలాది నిర్వాసితుల జీవితాలను అంధకారంలోకి నెట్టేసి రాజకీయ మైలురాయిగా మలచాలన్న ప్రభుత్వ తీరును సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి. రమాదేవి తీవ్రంగా తప్పుబట్టారు. పునరావాసం, పూర్తి నష్టపరిహారం, ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించకుండానే ప్రారంభోత్సవానికి హడావుడి చేయడం అభివృద్ధి కాదని, ప్రజలను నిలువునా ముంచే చర్యేనని విమర్శించారు. శుక్రవారం ఒంగోలు సుందరయ్య భవన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వెలుగొండ నిర్మాణంలో అన్ని ప్రభుత్వాల పాత్ర ఉన్నప్పటికీ, నిర్వాసితులకు న్యాయం చేయడంలో మాత్రం అన్ని ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సొరంగాలు, ప్రధాన నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ కాలంలో నిర్మాణం తుది దశకు చేరుకుందని గుర్తు చేశారు. అయితే ప్రాజెక్టు నిర్మాణంలో పురోగతి కనిపించినా, భూములు కోల్పోయిన రైతులు, నిర్వాసితుల జీవితాల్లో మాత్రం మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాజెక్టు కోసం 7,500 మంది రైతులు, రైతు కూలీలు, 11 ముంపు గ్రామాలకు చెందిన సుమారు 35 వేల మంది ప్రజలు తమ భూములు, ఇళ్లు, జీవనాధారాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించలేదని అన్నారు. 2009లో మైనర్లుగా ఉన్న వారు నేడు కుటుంబ బాధ్యతలు మోస్తున్న యువకులయ్యారని, 18 ఏళ్లు నిండిన ప్రతి నిర్వాసితుడిని ప్రత్యేక కుటుంబంగా గుర్తించి నష్టపరిహారం, పునరావాస ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 2009లో నోటిఫికేషన్ జారీ చేసి, 2019లో భూసేకరణ చేపట్టినా, 2026 జూన్ నాటికి కేవలం 2,500 మంది రైతులకు మాత్రమే పరిహారం అందిందని, మిగిలిన 4,500 మంది రైతులు ఇప్పటికీ నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. పూర్తి పరిహారం చెల్లించకుండా గ్రామాలు ఖాళీ చేయాలని ఒత్తిడి తేవడం చట్టవిరుద్ధమే కాక మానవ హక్కుల ఉల్లంఘన కూడా అవుతుందన్నారు. నిర్వాసితుల కోసం నిర్మించిన కాలనీల్లోనే పూర్తి వసతులు లేకపోవడం, కొన్ని చోట్ల లే-అవుట్లు కూడా సిద్ధం కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. తాగునీరు, విద్యుత్, రహదారులు, పాఠశాలలు, వైద్య సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కల్పించకుండానే గ్రామాలు ఖాళీ చేయాలనడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం చూపుతున్న చొరవ, భూములు త్యాగం చేసిన రైతులకు,ప్రజలకు న్యాయం చేయడంలో కనిపించడం లేదని విమర్శించారు. ముందుగా పూర్తి స్థాయి పునరావాసం, నష్టపరిహారం, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి... ఆ తర్వాతే ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయాలి. లేకపోతే నిర్వాసితులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. విలేఖరుల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె. మాబు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.వి. కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల్లో ఎమ్ ఎన్ అండ్ డీకే విద్యార్థులకు ప్రథమ బహుమతి



**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్ట్ 14**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పుల్లలచెరువులోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఎమ్ ఎన్ అండ్ డీకే హైస్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు.మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో ఎమ్ ఎన్ అండ్ డీకే విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు.ఈ సందర్భంగా ఎంఈఓ వెంకట భాస్కర్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు.అనంతరం ఎమ్ ఎన్ అండ్ డీకే హైస్కూల్‌ను సందర్శించి విద్యాబోధన, వసతులను పరిశీలించారు. పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ వేముల వీరయ్య, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ ,ఉపాధ్యాయులు, సిబ్బందిని అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వీఆర్వో






**పుల్లల చెరువు, పెన్ పవర్ ఆగస్టు 14**

పుల్లలచెరువు మండలంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శుక్రవారం నిర్వహించిన దాడిలో గంగవరం గ్రామ వీఆర్వో ఎస్.కె. మహబాషా లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడటం కలకలం రేపింది. రైతు నుంచి 20000 రూపాయలు లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు వీఆర్వోను అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనతో మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో ఒక్కసారిగా చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ నెల్లూరు డీఎస్పీ రామకృష్ణుడు తెలిపిన వివరాల ప్రకారం.. గంగవరం గ్రామానికి చెందిన రైతు ద్రోణాదుల వీరాంజనేయులు తన పొలాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకునేందుకు వీఆర్వో మహబాషాను సంప్రదించాడు. ఈ పనికి రూ.50 వేల లంచం ఇవ్వాలని వీఆర్వో డిమాండ్ చేసినట్లు తెలిపారు. ముందుగా రూ.30 వేలు చెల్లించాలని, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తయిన అనంతరం మిగిలిన రూ.20 వేలు ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు.వీఆర్వో సూచనల మేరకు రైతు గత జూన్ 6న ఫోన్‌పే ద్వారా రూ.30 వేలు చెల్లించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.అయితే నగదు తీసుకున్నప్పటికీ రైతు పొలానికి సంబంధించిన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేయకపోవడంతో బాధితుడు పలుమార్లు వీఆర్వోను సంప్రదించినట్లు చెప్పారు. అయినప్పటికీ స్పందన లేకపోవడంతో సహనం కోల్పోయిన రైతు చివరకు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.రైతు ఫిర్యాదుపై స్పందించిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్నారు. అధికారుల సూచనల మేరకు రైతు వీఆర్వోను సంప్రదించగా, మిగిలిన రూ.20 వేల నగదు తీసుకురావాలని వీఆర్వో సూచించినట్లు తెలిపారు.దీంతో శుక్రవారం గంగవరం గ్రామ సచివాలయంలో రైతు నుంచి రూ.20 వేల నగదును వీఆర్వో స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు ఒక్కసారిగా దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు డీఎస్పీ రామకృష్ణుడు వెల్లడించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజల పనులు చేయడానికి అధికారులు, సిబ్బంది ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే భయపడకుండా ఏసీబీని ఆశ్రయించాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసినా, అవినీతికి పాల్పడినా వెంటనే ఏసీబీకి సమాచారం అందించాలని డీఎస్పీ రామకృష్ణుడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లంచం కోరిన విషయాన్ని 1064 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు. అవినీతికి పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# ఎయిడ్స్ పై అవగాహన



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 14**

గిద్దలూరు పట్టణం లోని గాంధీ బొమ్మ సెంటర్ నందు 14 ఆగస్టు ఎయిడ్స్ పై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ యూత్ డే సందర్భంగా ఈనెల 12వ తేదీ నుంచి అక్టోబర్ 12వ తేదీ వరకు చేపడుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కళాజాత బృందం ద్వారా ప్రజలకు ఆకట్టుకునే రీతిలో ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు పాటల, నాటికలు ప్రదర్శనల ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై వ్యాప్తి నివారణ చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యాధిపై ఉన్న అపోహలపై ప్రజలకు వివరించారు గాంధీ బొమ్మ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు ఆసక్తిగా తిలకించారు అవసరమైన వారికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించినట్లు సిబ్బంది తెలిపారు ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్ పై సరైన అవగాహన కలిగి ఉండాలని అపోహలకు గురికాకుండా అవసరమైన సమయంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఓ ఆర్ డబ్ల్యూ వై. దుర్గ భవాని డి.సునీత ఎం. శైలజ.కళాజాత బృందం సభ్యులు.గ్రామ ప్రజలు సి ఎస్ సి చంద్రావతి ఓ ఆర్ డబ్ల్యూ పి.రిబ్కా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలీసులు, విద్యార్థుల సైకిల్ ర్యాలీ






**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 14**

దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం మార్కాపురం జిల్లా కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, డీఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి ఎస్వీకేపీ కళాశాల వరకు ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో పోలీసు అధికారులతో పాటు జిల్లా పరిషత్ ఝాశ్రీబతీఖు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు జాతీయ జెండాలు చేతపట్టి భారత్ మాతా కీ జై, వందేమాతరం అంటూ దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీని విజయవంతం చేశారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని యువతలో పెంపొందించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని డీఎస్పీ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ మహమ్మద్ అల్తాఫ్ హుస్సేన్, ఎస్ఐ లు విశ్వనాథరెడ్డి, వేమన, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అకడమిక్ ఇన్స్ట్రక్టర్స్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 14**



అకడమిక్ ఇన్స్ట్రక్టర్స్ పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి. రేణుక శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2026-2027 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, మునిసిపల్, మునిసిపల్ కార్పొరేషన్ స్కూల్ నందు అకడమిక్ ఇన్స్ట్రక్టర్స్ గా పని చేసేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. 2026 సెప్టెంబర్ 01 నుండి 2027 ఏప్రిల్ 30 వరకు 8 నెలల కాలానికి ఎస్ జి టి -104, ఎస్ఏ-137 మొత్తం 241 పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు వారి విద్యార్హత పత్రాల నకలను జతపరిచి సంబంధిత మండల విద్యాశాఖ అధికారికి ఈనెల 16 వ తేదీ నుండి 21 వ తేదీ లోపు దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఎస్ ఎ పోస్ట్ కొరకు హానరోరియం రూ. 12,500లు, ఎస్ జి టి పోస్ట్ కు రూ.10,000 లుగా నిర్ణయించినట్లు తెలిపారు. వివరాలకు ఆయా మండల విద్యాశాఖ అధికారులను సంప్రదించాలని డిఇఓ సూచించారు.

## మానవత్వం మరిచిన కూటమి ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి**



**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 14**

ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలకు న్యాయం చేసిన తర్వాతే నీళ్లు వదలాలని మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని తన నివాసంలో తనని వ్యాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996లో శంకుస్థాపన చేసి 2026లో ప్రారంభించడం సంతోషకరమైన విషయమే అయినా, ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన ప్రజలను వెంటనే ఖాళీ చేయమనడం సమంజసం కాదన్నారు. చట్ట ప్రకారం ముందస్తు నోటీసులు జారీ చేసి ఆరు నెలల సమయం ఇవ్వాలని, 18 ఏళ్లు నిండిన యువతకు ప్యాకేజీ, ప్రతి ఒక్కరికి పట్టాలు అందించి, పునరావాసాలు అభివృద్ధి చేసిన తర్వాతే తరలింపు చర్యలు చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మానాయక్, గౌస్ మొహిద్దిన్, మాలకొండయ్య, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రకాశం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 14**

ఉమ్మడి ప్రకాశం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సబ్ జూనియర్, జూనియర్ బాల బాలికలు, సీనియర్ స్త్రీ పురుషుల జిల్లా జట్ల ఎంపిక ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు గుడ్లూరు మండలం చేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ప్రకాశం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ సురేష్, ఏ రామ్మోహన్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి, అర్హత గల క్రీడాకారులు సంబంధిత ధ్రువపత్రాలు తో హాజరు కావలసినదిగా తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ 9010613146 9000391008 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# మోటార్ సైకిల్ దొంగల ముఠా అరెస్ట్ -డి.ఎస్.పి నాగరాజు

### దొంగతనాలకు పాల్పడుతున్న 8 మంది సభ్యుల ముఠా అరెస్ట్ -17 లక్షల విలువగల 13 మోటార్ బైకుల స్వాధీనం

### ఈజీ మనకి అలవాటు పడి దొంగలుగా మారిన యువకులు

**పెన్ పవర్, కంభం ఆగస్టు 14**






వారంతా యువకులే దొంగతనాలకు బానిసలుగా మారిపోయారు. ఈజీ మని కీ అలవాటు పడి ఖరీదైన బైకులను దొంగతనాలు చేస్తూ జలసాలకు మరిగి ఎటికేలకు పట్టుబడటంతో వారి బండారం ఒక్కసారిగా వెలుగులోనికి వచ్చింది. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు చోరీ ముఠాను పట్టుకొనడం జరిగింది. వాటి వివరాలను కంభం పోలీస్ స్టేషన్ లో శుక్రవారం మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు సీఐ కే. మల్లికార్జున ఎస్సై శివ కృష్ణారెడ్డి బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి వివరాలను వెల్లడించారు. కంభం బేస్తవారిపేట మార్కాపురం నెల్లూరు జిల్లా కావలి వేటపాలెం తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా కొండాపురం పలు ప్రాంతాలలో 8 మంది ముఠా సభ్యులుగా ఏర్పడి మోటార్ బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నారు. చోరీ చేసిన వాహనాల నెంబర్ ప్లేట్లు మార్చడం జరుగుతుంది. ఈ ముఠా సభ్యుల నుండి 17 లక్షల విలువ కలిగిన 13 మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొనడం జరిగింది. పట్టుబడిన వాహనాలలో ఖరీదైన రాయల్ ఎన్ఫీల్డ్ పల్సర్ మరియు నూతన హీరో కంపెనీలకు చెందిన మోటర్ బైకులు ఉన్నాయి. నేరానికి పాల్పడిన వారే కాక వీరికి సహకరించిన వ్యక్తులను కూడా అరెస్టు చేసినట్లు తెలిపారు. మోటర్ బైక్ దొంగతనానికి పాల్పడిన ముఠాలో బేస్తవారిపేట కు చెందిన పసుపులేటి రసూల్ బత్తుల శ్రీహరి బత్తుల శ్రీను అన్యబోయిన అఖిల్ కుమార్ శ్రీరామ్ ప్రసన్నకుమార్ దూదేకుల బాబు అలాగే మార్కాపురానికి చెందిన జూటూరి ఇమ్మానియేల్ దూదేకుల సాదిక్ అనువారు ఉన్నారు. కంభం పోలీస్ స్టేషన్ పరిధిలో 3 బైకులు బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 3 బైకులు మార్కాపురం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో4 బైకులు కావలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1 బైకు తెలంగాణ రాష్ట్రం జోగులాంబ పరిధిలో 1 బైకు దొంగతనాలు చేసినట్లు వారు వెల్లడించారు. ముద్దాయిలు మొదటి స్నేహితులుగా ఏర్పడి మద్యం తదితర వ్యసనాలకు అలవాటు పడిన వారు తర్వాత ఈజీగా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో మోటార్ సైకిల్ ను దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నట్లు విచారణలో వెల్లడించారు. ఇంటి వద్ద పార్కింగ్ చేసిన మోటార్ సైకిళ్లను గమనించి వాటి సైడ్ లాక్ విరగొట్టి వాటిని దూరం తీసుకెళ్లి మాయం చేసే వారన్నారు. ఈ మోటార్ సైకిల్ ను బేస్తవారిపేట సమీపంలోని దర్గా కొండ వద్ద దాచే వారన్నారు .అంతేకాక మార్కాపురంలో కూడా దాచేవారని వెల్లడించారు. ఈ విధంగా వారు దొంగతనాలకు పాల్పడుతుండగా చోరీకి చేసిన మోటర్ బైకులను అందులో 3 మోటార్ సైకిల్ లను కొంతమంది వ్యక్తులకు విక్రయించేందుకు తీసుకెళుతున్న సమయంలో కంభం వై జంక్షన్ వద్ద పోలీస్ తనిఖీల్లో పట్టుబడగా వాటిని విచారించి స్వాధీన పరుచుకొని మిగిలిన 10 మోటారు బైకుల వివరాలను సేకరించడం జరిగింది. 8 మంది ముద్దాయిలను అరెస్టు చేసి చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పట్టుబడిన మోటార్ సైకిళ్లను ఆయా పోలీస్ స్టేషన్లో అప్పజెప్తామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి వెంటనే కోర్టుకు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. చోరీ ముఠాను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను అభినందించారు.

## పొడలకుంట్లపల్లి గ్రామంలో టీడీపీలోకి భారీగా చేరికలు

**50 కుటుంబాలకు పైగా టీడీపీలో చేరిక -కండువాలు కప్పి టిడిపి లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి**

**కూటమి ప్రభుత్వ లో జరుగుతున్న సంక్షేమం -అభివృద్ధి**

**గిద్దలూరు లో అశోక్ రెడ్డి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుండటం తో ఆకర్షితులమై**





**గిద్దలూరు: పెన్ పవర్ ఆగస్టు 14**

గిద్దలూరు మండలంలోని పొదలకుంట్ల పల్లి గ్రామంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. పొదలకుంట్ల పల్లి గ్రామంలో చేరెడ్డి జయరాం రెడ్డి, రాజుపాలెం గ్రామంలో గోడి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కలిపి సుమారుగా 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో గురువారం రాత్రి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి చేరెడ్డి చిన్న పాపి రెడ్డి, రమణా రెడ్డి, గొంటు మధు సుధన్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, రఘురామ రెడ్డి, గొంటు సాయి కుమార్ రెడ్డి, మారం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ ఆకుల మహేష్, గాజుల పల్లె శివ శంకర్ రెడ్డి, ఎమ్ గురెడ్డి, కందుల వెంకటేశ్వర రెడ్డి తదితరులకు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ సిద్ధాంతాలు, కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో ప్రజలు టీడీపీలో చేరడం పట్ల ఎమ్మెల్యే అశోక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమిప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోందని, సంక్షేమ ఫలాలు అందరికి చేరవేస్తున్నా మన్నారు. రాష్టంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నామని, గిద్దలూరులో కూడా అభివృద్ధి లో ముందున్నామన్నారు. అందరం కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు, ప్రభుత్వం అందించే సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి పార్టీల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొమరోలు ప్రభుత్వ ఆసుపత్రికి డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్సును అందజేసిన దాతలు

**కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని దాతలు అభినందించిన గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, తదితర నేతలు**





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 14**

పేదల సౌకర్యార్థం డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ ను కొనుగోలు చేసి కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అందజేసిన దాతలను గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి అభినందించారు. కొమరోలు మండలం సూరవారిపల్లె గ్రామపంచాయతీలోని బెడుసుపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ పునుగుపాటి వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు గురు, రమేష్ లు పేదల సౌకర్యార్థం డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్సు్ను కొనుగోలు చేసి కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అందజేసేందుకు చర్యలు తీసుకున్నారు ఆ మేరకు శుక్రవారం డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అందజేసే కార్యక్రమానికి గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు యాదవ్, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వీరం రెడ్డి శంకర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ఫ్రీజర్ బాక్స్ ను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని వి శాంతికి అందజేశారు. ఆ సందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మరణించిన వ్యక్తులను దూర ప్రాంతాలలోని వ్యక్తులు వచ్చి చివరి చూపు చూసుకునేందుకు వీలుగా ఒకటి రెండు రోజులు మృతదేహాన్ని భద్రపరిచేందుకు అవసరమైన ఫ్రీజర్ బాక్స్ ను కొమరోలు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అందజేయాలనే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అంటూ దాతలు స్వర్గీయ పునుగుపాటి వెంకటసుబ్బమ్మ కుటుంబ సభ్యులు గురు, రమేష్ లను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో వైద్య అధికారిని శాంతి, బెడుసు పల్లె, సూరవారిపల్లె, ఎర్రగుంట్ల, కొమరోలు తదితర గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నేతలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పేదల సౌకర్యార్థం ఫ్రీజర్ బాక్సు్ను తమ ఆరోగ్య కేంద్రానికి అందజేసిన దాతలకు, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు వైద్యాధికారిని శాంతి అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి కార్యకర్తలు సంసిద్ధం కావాలి

**బిజెపి రాష్ట్ర నాయకులు యశ్వంత్**

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 14**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి నాయకులు, కార్యకర్తలు సంసిద్ధం కావాలని రాష్ట్ర బిజెపి నాయకులు, గుంటూరు పొగాకు బోర్డు సిహెచ్ యశ్వంత్ కోరారు. శుక్రవారం నాడు పొదిలి పట్టణంలోని ఎన్జీవో భవన్ లో జరిగిన మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం అన్ని విధాల ముందుకు సాగుతుందని ఆయన వివరించారు. భారతీయ జనతా పార్టీ గ్రామస్థాయి నుండి పటిష్టపరిచే విధంగా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి, జిల్లా బిజెపి అధ్యక్షులు పివి కృష్ణారావు, జిల్లా బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ ఖాదర్ భాష, జిల్లా బిజెపి నాయకులు ఎం శివ ప్రసాద్, ఎన్ శ్రీనివాసరెడ్డి, కే పిచ్చయ్య, దోర్నాల రమణారెడ్డి, ఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకం మనదేశ ఔనత్యం

**టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు**




**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగస్ట్ 14**

ఎందరో స్వాతంత్ర సమరయోధులు దేశ స్వాతంత్ర సముపార్జనకు అమరులు అయ్యారని, జాతీయ పతాకం మన దేశ ఔనత్యమని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. శుక్రవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వారోత్సవాల సందర్భంగా పట్టణంలో 1500 మంది విద్యార్థులతో 300అడుగుల జాతీయ జెండాతో తహశీల్దార్ కార్యాలయం నుండి కొలుకుల సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్ చార్జ్ గూడూరిఎరిక్షన్ బాబు మాట్లాడుతూ బ్రిటిష్ ముష్కరుల కబంధ హస్తల నుండి దేశ స్వాతంత్ర్యం సాధించడం కోసం అమరులైన త్యాగ ధనులనుస్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వాతంత్ర్య ఫలాలు అందరికి దక్కేలా ప్రజా పరిపాలన అందిస్తున్నారని, అధికారులు చిత్త శుద్ధిగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ అయ్యేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయలక్ష్మి, యంఈఓ అంజనేయులు, అన్ని శాఖల, అధికారులు, పాఠశాలల విద్యార్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిరంతర ట్రాఫిక్ అంతరాయం పై ప్రత్యేక దృష్టి

**- ఎస్సై నాగమల్లేశ్వరరావులి**





**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 14**

సంతమాగులూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు ఆదేశాల మేరకు మండలంలోని పుట్టావారిపాలెం కూడలిలో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్న ట్రాఫిక్ అంతరాయానికి పరిష్కారం జరిగింది. రోజులాగే శుక్రవారం కూడా కిలోమీటర్ల మేర ఆగిపోయిన వాహనాలను ఏఎస్ఐ వెంకటేశ్వర్లు చొరవతో ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడం జరిగింది. గత కొద్దిరోజులుగా విజయవాడ నుండి అనంతపురం వెళ్లే ప్రధాన రహదారి మేదరమెట్ల నుండి నార్కెట్ పల్లి వెళ్లే ప్రధాన రహదారి ఈ రెండు రహదారులు పుట్టావారిపాలెం జంక్షన్ వద్ద కలుస్తాయి. అయితే గతంలో కన్నా వాహనాల రద్దీ విపరీతంగా పెరగడంతో ట్రాఫిక్కు ఎనలేని అంతరాయం కలుగుతుంది. ఎస్సై నాగమల్లేశ్వరరావు వచ్చిన తరువాత కొంతమేర పోలీసులను ఉంచి ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని వాహన చోదరులు తెలిపారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని వాహన చోదరులు, స్థానికులు తమ గోడును వెళ్ళబుచ్చుకున్నారు.

# ఉత్సహంగా సాగిన బ్యాట్మెంటన్ పోటీలు

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఒంగోలు ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల






**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 14**

గత మూడు రోజులుగా ఒంగోలు లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీలో జరుగుతున్న యోనె క్స్ సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ 2026 అండర్ 19 బాలి బాలికల ఛాంపియన్ షిప్ పోటీలు శుక్రవారం జరిగిన మ్యాచ్ లలో బాల బాలికల మిక్సడ్ డబుల్స్,సింగిల్స్ మ్యాచ్ లు నువ్వా.. నేనా అన్నట్లు సాగాయి. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి,ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ప్రకాశం జిల్లా లో అత్యుత్తమ శిక్షణ,ఆధునిక సౌకర్యలు, వసతులు,నిపుణుల పర్యవేక్షణతో కూడిన లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ లో అంతర్జాతీయ,జాతీయ స్థాయిలో టోర్నమెంట్స్ నిర్వహించే సౌకర్యం మన జిల్లా ఒంగోలు లో ఉండటం విశేషం అని అన్ని వసతులతో స్టేడియం నిర్మించి అచ్యుత్తమ, ఔత్సాహిక క్రీడాకారులను శిక్షణ ఇచ్చి బ్యాడ్మింటన్ క్రీడాకారులను దేశానికీ అందిస్తున్న లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళి ని మాగుంట శ్రీనివాసులు రెడ్డి,దామచర్ల జనార్దన్ అభినందించారు. అనంతరం మాగుంట, దామచర్ల ఇద్దరు కలసి స్వయంగా బ్యాట్ పట్టుకొని డబుల్స్ మ్యాచ్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కార్యదర్శి పి.విజయకృష్ణ, లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళి కృష్ణ, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రఘుబాబు,అశోక్ రెడ్డి,దండు శ్రీనివాసరావు, నితిన్ రెడ్డి,కొనిజేటి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## జామియా మస్జిద్ (పెద్ద మస్జిద్) నూతన కమిటీ ఎన్నిక



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 24**

గిద్దలూరు పట్టణంలో ని జామియా మస్జిద్ (పెద్ద మస్జిద్) మేనేజింగ్ కమిటీ అధ్యక్షులుగా పటాన్ ఆదశీ ఖాన్ ను నియమిస్తూ వక్ఫ్ బోర్డ్ ఉత్తర్వులు జారీచేసింది. పెద్ద మస్జిద్ పరిధిలోని ముస్లింలు క్రమబద్ధమైన నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ గతంలో వక్ఫ్ బోర్డుకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు దాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశీలించిన తరువాత సంస్థ వ్యవహారాలను మెరుగైన సేవలు అభివృద్ధి కోసం యాజమాన్య మార్పును మెజారిటీ ముస్లిమ్ లు కోరుకోవడం వల్ల వక్ఫ్ బోర్డు నూతన కమిటీని ఏర్పాటు చేసి ఉత్తర్వులు జారీచేసింది . అధ్యక్షుడిగా పి. ఆదశీ ఖాన్,ఉపాధ్యక్షుడుగా మహబూబ్ పీర, కోశాధి కారులుగా పి. అమానుల్ల ఖాన్, షేక్. సుభాని, కార్యదర్శి గా షేక్ టపా వలి, సభ్యులుగా షేక్ ఉమర్ ఫరూక్ భాష, షేక్ మంజూరు ఇలాహీ, షేక్ జావిద్ అక్తర్, పటాన్ మైనుద్దీన్ ఖాన్, పటాన్ హుసేన్ ఉద్దీన్, ముత వసీద్ లను సభ్యులుగా ఎన్నుకున్నారు . నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యలకు పట్టణంలోని ముస్లిం సోదరులు శు భాకాంక్షలు తెలియజేశారు.

## స్వాతంత్ర దినోత్సవం రోజు ఎటువంటి మధ్య విక్రయాలు జరిపిన కఠిన చర్యలు తప్పవు

**పొదిలి ఎక్సైజ్ సి ఐ అరుణకుమారి**

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 14**



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం నాడు ఎటువంటి మధ్య విగ్రహాలు జరిపిన, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని పొదిలి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. అరుణ కుమారి హెచ్చరించారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి మధ్య విగ్రహాలు జరిపిన, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడేది లేదని ఆమె హెచ్చరించారు.

## అంతర్జాతీయ పార్సిల్ సేవలను వినియోగించుకోవాలి - ప్రకాశం డివిజన్ సీనియర్ సూపరింటేశీడెంట్ మహమ్మద్ జాఫర్ సాదిక్

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 14**

అంతర్జాతీయ పార్సిల్ సేవలను వినియోగించుకోవాలని ప్రకాశం డివిజన్ పోస్ట్ ఆఫీస్ సీనియర్ సూపరింటేశీడెంట్ మహమ్మద్ జాఫర్ సాదిక్ తెలిపారు. జిల్లాలోని ప్రజలు, వ్యాపారస్తులు, చిన్న తరహా ఉత్పత్తిదారులు, హస్త కళాకారులు, ఎగుమతి దారులు విదేశాలకు తమ ఉత్పత్తులు, బహుమతులు, పత్రాలు ఇతర అనుమతించబడిన వస్తువులను పంపించేందుకు భారత తపాలా శాఖా అందిస్తున్న అంతర్జాతీయ పార్సిల్ సేవలను, ఇంటర్నేషనల్ స్పీడ్ పోస్ట్, ఇంటర్నేషనల్ ట్రాక్డ్ ప్యాకెట్ సర్వీస్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని తెలిపారు. లోకల్ టు గ్లోబల్ కార్యక్రమం ద్వారా స్థానికంగా తయారయ్యే నాణ్యమైన ఉత్పత్తులను దేశీయ మార్కెట్లతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు చేరవేయడమే లక్ష్యంగా తపాల శాఖ పనిచేస్తుందని చెప్పారు. ప్రకాశం డివిజన్ పరిధిలోని అన్ని పోస్ట్ ఆఫీస్ లలో ఈ సేవలో అందుబాటులో ఉన్నాయని ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పెన్షనర్లకు నిర్వహించిన క్రీడల్లో విజేతలు..

**గిద్దలూరు, పెన్ పవర్ ఆగస్ట్ 14**



80వ స్వాత్రంత్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో గడచిన నాలుగు రోజులుగా గిద్దలూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్లకు వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహించి విజేతల వివరాలను శు క్రవారం ప్రకటించారు. వరుసగా మొదటి, రెండవ స్థానాల్లో నిలిచిన విజేతల వివరాలిలా ఉన్నాయి. సీనియర్స్ కేరమ్స్ సింగిల్ విభాగంలో డి. బాల వెంకటరెడ్డి, ఎం. శ్రీరాములు డబుల్స్ లో ఎం. శ్రీరాములు-సూరె కొండయ్య,డి. బాల వెంకటరెడ్డి-పి. శివారెడ్డి బృందాలు వరుసగా విజేతలుగా నిలిచారు. జూనియర్స్ సింగిల్ విభాగంలో జి. రామచంద్రారెడ్డి,డి.సి హెచ్ కమాల్ సాహెబ్, డబుల్స్ లో డి.సి. హెచ్ కమాల్ సాహెబ్-సి.వి సుబ్బారెడ్డి,బి. పాండు-బి.పీరయ్యలు గెలిచారు. చదరంగంలో ఎం. జయరామిరెడ్డి,ఎం. కాశీశ్వరరావు విజేతలయ్యారు. జ్ఞాపకశక్తి పోటీలో వై.వి రంగయ్య, ఆర్. పోలయ్య,త్రీ లెగ్స్ పందెంలో ఎం. సత్యనారాయణ రెడ్డి-ఆర్. పోలయ్య జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, సి.వి సుబ్బారెడ్డి-డి.సి హెచ్ కమాల్ సాహెబ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. షాట్ ఫుట్ లో,ఎం.ఎస్ ఎన్ రెడ్డి,ఆర్.పోలయ్య, రింగ్ షూటింగ్ పోటీలో డి.సి .హెచ్ కమాల్ సాహెబ్, షేక్ నాయబ్ రసూల్ ప్రథమ, ద్వితీయ విజేతలుగా నిలిచారు. విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం బహుమతులు ప్రదానం చేస్తారని గిద్దలూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గొటికె రవీంద్రనాథరెడ్డి తెలిపారు.

## పచ్చదనం పెంపొందిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**గిద్దలూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన అర్బన్ సీఐ సురేష్**



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 14**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందించడమే మనం ఇచ్చే నిజమైన కానుక అని గిద్దలూరు అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ సురేష్ పేర్కొన్నారు. హర్ ఘర్ తిరంగా' ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గిద్దలూరు అర్బన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసు సిబ్బందితో కలిసి ఆయన మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ... ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. దేశభక్తి స్ఫూర్తిని నింపే 'హర్ ఘర్ తిరంగా' వేళ, ప్రతి ఇంటా ఒక మొక్క నాటి పర్యావరణ చైతన్యాన్ని చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొని పీఎస్ ఆవరణలో పలు మొక్కలను నాటారు.

## త్రివర్ణ విద్యుత్ కాంతుల్లో గ్రామ సచివాలయ కార్యాలయం



**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 14**

80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సంతమాగులూరు మండలం కామేపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ సురేష్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయానికి త్రివర్ణ కాంతులతో విద్యుత్ అలంకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ జాతీయ జెండా విశిష్టతను గ్రామ ప్రజలకు వివరించారు. జాతీయ జెండాను గౌరవించడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క పౌరుడిలో దేశభక్తి వ్యక్తిగత బాధ్యతగా మెలిగి ఉండాలని, దేశభక్తి అనేది విద్యార్థి స్థాయి నుంచే పెంచుకోవాలని, ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యతగా మార్చుకొని కులమతాలకు దూరంగా ఉండి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరపాలని ఆయన తెలిపారు.

## 16 నుండి అకాడమిక్ ఇంస్ట్రక్టర్స్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం -ఎంఇఓ గోవర్ధన్

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 14**

రాష్ట్ర వ్యాప్తముగా 2026-2027 విద్యా సంవత్సరములో 1 సెప్టెంబరు 2026 నుండి 30 ఏప్రిల్ 2027 వరకు మొత్తం 8 నెలల కాలానికి టెంపరరీ ప్రాతిపదికన పనిచేయుటకు అకడమిక్ ఇంస్ట్రక్టర్స్ కి సంబందించిన నోటిఫికేషన్ విడుదల అయినదని ఎంఇఓ గోవర్ధన్ శు క్రవారం తెలిపారు. రాష్ట్రములో 3597 ఎస్.జీ.టీ లు మరియు 2937 ఎస్.ఏ లు మొత్తం కలిపి 6534 అకడమిక్ ఇంస్ట్రక్టర్స్ పోస్ట్ ఉన్నాయన్నారు. ఇందులో ప్రకాశం జిల్లాకు సంబందించి 104 ఎస్.జీ.టీ లు మరియు 137 ఎస్.ఏలు మొత్తం కలిపి 241 అకాడమిక్ ఇంస్ట్రక్టర్స్ పోస్ట్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి కలిగిన వారు 16 ఆగస్టు 2026 నుండి అప్లై చేసుకోవచ్చునన్నారు. పూర్తి చేసిన అప్లికేషన్స్ సంబందించిన మండల విద్యాశాఖ అధిఖారి కార్యాలయం నందు సమర్పించాలని జిల్లా విద్యా శాఖ అధిఖారి తెలిపి ఉన్నారని ఆయన అన్నారు. మరింత సమాచారం కోసం మండల విద్యా శాఖాది ఖారి, గుడ్లూరును సంప్రదించాలని తెలియజేశారు. గుడ్లూరు మండలము నకు సంబంధించి బసిరెడ్డిపాలెం హైస్కూలు నందు ఎస్.ఏ(ఇంగ్లీష్), అడవిరాజుపాలెం హైస్కూలు నందు ఎస్.ఏ (మాథ్స్), పొట్లూరు హైస్కూలు నందు ఎస్.ఏ (సోషల్) పోస్ట్ లు ఖాళీలు ఉన్నవని ఎంఇఓ లు తెలియజేశారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి రాగి తీగ అపహరణ

**ఇడమ కళ్ళు గ్రామ సమీపములో గురువారం అర్ధరాత్రి సంఘటన**





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 14**

కొమరోలు మండలం వీడుమకల్లు గ్రామ సమీపంలో గల 16 కే.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను గుర్తుతెలియని దొంగలు గురువారం అర్ధరాత్రి పగులగొట్టి ట్రాన్స్ఫారం లో గల రాగి తీగను అపహరించుకొని వెళ్లిన సంఘటన వెలుగు చూసింది. ఎడమ కళ్ళు గ్రామ సమీపంలో గల ఇండస్ టవర్ కు విద్యుత్ సరఫరా చేసేందుకు టవర్కు సమీపంలో విద్యుత్ శాఖ 16 కెవి విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ను గతంలో ఏర్పాటు చేసింది. కాగా గురువారం రాత్రి 1:00 సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్ను పగులగొట్టి అందులో గల రాగి తీగను అపహరించుకుని వెళ్లారు. సమాచారం అందుకున్న లైన్ ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్ బాబు,జేఎల్ఎం వై హరికృష్ణ దొంగతనం జరిగిన సంఘటనను వివరిస్తూ కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులకు సమాచారం అందించారు. ఆ మేరకు గిద్దలూరు విద్యుత్ శాఖ డీఈఈ శేషగిరిరావుకు సమాచారం అందించిన ఏఈ శ్రీనివాసులు శుక్రవారం ఉదయం డి ఈఈ శేషగిరిరావు తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. దొంగలు అపహరించిన రాగి తీగ విలువ 10 వేల రూపాయలు వరకు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లుగా ఏ ఈ శ్రీనివాసులు తెలిపారు. ఆ మేరకు కొమరోలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కొమరోలు ఇన్చార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ నారాయణ ఫిర్యాదును స్వీకరించి సమాచారాన్ని పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించామని, వారి సూచనలు సలహా మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లుగా ఇన్చార్జి ఎస్ హెచ్ ఓ నారాయణ తెలిపారు.

## ఖర్గే ని అవమానించడం దళితుల ఆత్మగౌరవాన్ని అవమానించడమే

**ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్. గౌస్**



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 14**

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హల్ద్వానీ రామ్ లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ర్యాలీ అనంతరం ఆ ప్రదేశాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు గంగాజలంతో శుద్ధి చేయడం దళితుల పట్ల ఉన్న వివక్షకు నిదర్శనమని, ఇది కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, దళిత నాయకుడు మల్లికార్జున ఖర్గే ని అవమానించడం కాదని దేశంలోని కోట్లాది దళితుల ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ అన్నారు. శుక్రవారం హల్ద్వానీ రామ్లీలా మైదానంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ర్యాలీ అనంతరం, ఆ ప్రాంతాన్ని గంగాజలంతో శుద్ధి చేసిన ఘటనను నిరసిస్తూ ఒంగోలు నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దేవిరెడ్డి ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంతంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఎస్సి సెల్ కో చైర్మన్ వద్దండి మల్లికార్జున రావు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ మన్నం ప్రసన్న రాజు,డిసిసి ఉపాధ్యక్షులు షేక్ రసూల్, డిసీసీ ప్రధాన కార్యదర్శులు ఎం జాకబ్, జిల్లా లీగల్ జిల్లా అధ్యక్షులు సుదర్శి రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ సుభాన్,రాయపాటి గిడ్యోన్, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇమామ్, షేక్ రియాజ్, సయ్యద్ లతీఫ్, ఖరీదు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంతమాగులూరు పాత్రికేయులకు ఏషియన్ హాస్పిటల్ యాజమాన్యం ఆరోగ్య భద్రత

**ఆదర్శ మల్టీమీడియా అసోసియేషన్ పాత్రికేయులకు హెల్త్ కార్డులు పంపిణీ**





**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 14**

సంతమాగులూరు మండలంలోని ఆదర్శ మల్టీమీడియా అసోసియేషన్ పాత్రికేయులకు శుక్రవారం ఏషియన్ హాస్పిటల్స్ అధినేత డా.వంశీ నాథ్ రెడ్డి, డా. కొండారెడ్డి త్రివేణి దంపతులకు 80 వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. పూలమాలవేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం పాత్రికేయుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏషియన్ హాస్పిటల్ యాజమాన్యం స్పందించి పాత్రికేయులకు రాయితీతో కూడిన హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీనాథ్ మాట్లాడుతూ పాత్రికేయుల అభివృద్ధికి నా వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల సంతమాగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేసి సామాజికవేత్తగా పేరు, మన్ననలు పొందారు. సామాజిక సేవలు తనకంటూ ఒక ముద్ర ఉందని ఆదర్శ మల్టీమీడియా అసోసియేషన్ అధ్యక్షులు అంగలకుదుటి కోటేశ్వరరావు, కుమ్మెత అంజిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు గుర్రాల రామ్మోహన్, ఉపాధ్యక్షులు పిల్లలమర్రి అశోక్ కుమార్, కార్యదర్శి నాగూర్ వలి, సభ్యులు షేక్ ఖాదర్ మస్తాన్, సురేష్, తమ్మిశెట్టి కృష్ణ, నల్లగట్ల షంగర్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీ పై వైకాపా కుట్రలు

## - ఎమ్మెల్యే దామచర్ల ఆక్షేపణ - జిల్లాలో గ్రంధాలయాల అభివృద్ధి కి కృషి - ఎంపీ మాగుంట

## - జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీ ప్రారంభించిన ఎంపీ.. ఎమ్మెల్యే

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 14**

మెగా డీఎస్సీ ద్వారా 16వేల మందికి పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు ఇచ్చిన 8నెలల తర్వాత వైసీపీ దీక్షలకు దిగడాన్ని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు తీవ్రంగా ఆక్షేపించారు. వైసిపి చేసే దీక్షల్లో డిఎస్సీలో తమకు అన్యాయం జరిగిందంటూ ఒక్క అభ్యర్థి అయినా కూర్చున్నాడా అని ప్రశ్నించారు. శుక్రవారం ఒంగోలులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన డిజిటల్ లైబ్రరీని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరే చౌదరి తో కలిసి ఎమ్మెల్యే దామచర్ల ప్రారంభించారు. మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు జీవిత చరిత్రపై ముద్రించిన పుస్తకాన్ని ఎంపీ, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ చేసిన నాటి నుండి ఎలాగైనా ఇబ్బంది పెట్టాలని వైసిపి కుట్రలు పన్నుతూ వస్తుందని, చివరకు కోర్టుకు వెళ్లి అక్షింతలు వేయించుకున్న విషయాన్ని దామచర్ల గుర్తు చేశారు. స్టేట్ పాలసీ ప్రకారం ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు ఎమ్మెల్యే జనార్దన్ రావు తెలిపారు. ఇసుక రీచ్ లేనిచోట నుండి ప్రభుత్వం నిర్ణయించిన మేరకు రవాణా ఛార్జీ వసూలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని, దీనిపై అవగాహన లేకుండా కొంతమంది ఇష్టారీతిన మాట్లాడడాన్ని దామచర్ల ఖండించారు. జిల్లా గ్రంథాలయ సంస్థకు



కార్పొరేషన్, మున్సిపాలిటీలు, పంచాయతీల నుండి ఎంతమేర బకాయిలు రావాలో రికార్డు తీయమని చైర్ పర్సన్ ను సూచించినట్లు దామచర్ల తెలిపారు. రంగారాయుడు చెరువుపై వాకర్స్ కోసం అక్కడే ఒక చిన్న గది కట్టి మినీ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ నిర్వాకం కారణంగానే కోట్లాది రూపాయలు నిలిచిపోయాయని, దీనివల్ల ఇబ్బందులు తలెత్తుతున్నట్లు చెప్పారు. ఈ విషయంపై కూడా ప్రత్యేక దృష్టి



సారించినట్లు దామచర్ల జనార్దన్ రావు వెల్లడించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి చెప్పారు. ఎంపీ లాడ్స్, సిఎస్ఆర్ ఫండ్స్ కూడా సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. భావితరాలను దృష్టిలో పెట్టుకొని ఒంగోలు గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జి సెక్రెటరీ కుమార్ రాజా, ఉప గ్రంథ పాలకులు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది కె. సంపూర్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు -ముత్తుముల క్రిష్ణ కిశోర్





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 14**

గిద్దలూరు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారికి పూజలు నిర్వహించారు . నియోజకవర్గం,పట్టణ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసి నట్లు తెలిపారు. ఆలయ పాలకమండలి కృష్ణ కిశోర్ కు ఆల్యమర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు క్రిష్ణ కిశోర్ రెడ్డి ని శాలువా, పూల మాలతో ఘనంగా సన్మానించారు.అర్చకులు క్రిష్ణ కిశోర్ తీర్థ, ప్రసాదాలు నొసంగి వేదాశీస్సులు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా డాక్టర్ జెవి నారాయణ



**గిద్దలూరు: పెన్ పవర్ ఆగస్టు 14**

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గిద్దలూరుకు చెందిన డాక్టర్ జేవీ నారాయణ ఎంపిక చేశారు . పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన సేవలు, కృషిని గుర్తించి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అవకాశం కల్పించడం పట్ల బీజేపీ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి జేవీ నారాయణ నిరంతరం కృషి చేశారని నాయకులు పేర్కొన్నారు. ఆయనకు రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యత దక్కడం గిద్దలూరు ప్రాంత బీజేపీ శ్రేణులకు గర్వకారణమన్నారు. జేవీ నారాయణకు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## పలు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే జనార్ధన్

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 14**

ఒంగోలు నగరంలోని ఎస్ జీవీఎస్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం దేవరపల్లి శ్రీనివాస్ కుమార్తె ఓణిల వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అదే విధంగా ఒంగోలు నగరంలోని జిల్లా గ్రంథాలయం నందు డిజిటల్ లైబ్రరీ విభాగం ప్రారంభోత్సవ కార్యక్రమం, భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు జీవిత చరిత్ర పుస్తకము "వెంకయ్య నాయకుడు" పుస్తకాలను గ్రంథాలయాలకు అందజేశారు. అనంతరం ఒంగోలు నగరంలోని 37వ డివిజన్ ఎంఎం రోడ్డు జంక్షన్ సౌత్ బైపాస్ నందు లైవ్ స్పేస్ ఫర్నిచర్, ఇంటీరియర్ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. 33వ డివిజన్ లార్డ్స్ కృష్ణ స్టేడియం నందు రాష్ట్ర స్థాయి బ్యాట్మెంట్ పోటీలు ప్రారంభోత్సవం, 32వ డివిజన్ రాజీవ్ నగర్ నందు అలహారి బాలకృష్ణ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్.జి పాడు మండలం ఈదుమూడి గ్రామం నందు కూనం రాంబాబు కుమారుని వివాహ వేడుకకు హాజరై దంపతులను ఆశీర్వదించారు.





## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 14**

80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఒంగోలు నగరం సర్వాంగ సుందరంగా సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ముమ్మర ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు, జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తో కలసి క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. వేడుకల ప్రాంగణంలో పండాల్స్ నిర్మాణం, వేదిక అలంకరణ, పరేడ్ మార్చ్ ఫాస్ట్ ప్రాక్టీస్, మైక్ సిస్టమ్, విఐపి, సాధారణ ప్రజల కూర్చునే ప్రాంతాలను వారు నిశితంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జాతీయ పండుగను జిల్లా ప్రజలందరూ గర్వించేలా, అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వేడుకలకు విచ్చేసే ప్రజాప్రతినిధులు, అధికారులు, విలేఖరులు, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రాంగణంలో తాగునీటి సదుపాయం, ప్రాథమిక వైద్య దుపాయాలు నిరంతరం అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ?జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ... పరేడ్ గ్రౌండ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపులు, వాహనాల పార్కింగ్ స్థలాల కేటాయింపును క్రమబద్ధీకరించామని, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ అమరికలను పూర్తి చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లకు కూడా తావులేకుండా వేడుకలను విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డి.ఆర్.ఓ వెంకట రమణ, ఒంగోలు ఆర్డీవో, జిల్లా స్థాయి అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నూతన పోలీస్ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ పి రాజబాబు ఎస్పీ హర్షవర్ధన్ రాజు తో కలిసి పరిశీలించారు.

## చంద్రబాబు దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక పూజలు




**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 14**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, మార్కాపురం ప్రాంతం సుభిక్షంగా ఉండాలని కోరుతూ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల చివరి నాటికి వెలుగొండ ప్రాజెక్టు నీళ్లు వెలుగొండ సాగర్‌కు విడుదల చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం పూర్తికాని ప్రాజెక్టును ప్రారంభించిందని, కూటమి ప్రభుత్వం 3000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రాజెక్టును పూర్తి చేసిందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు ప్రతి గుడి, చర్చి, మసీదులో ప్రత్యేక పూజలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాకి 462 అకడమిక్ ఇన్ స్పెక్టర్ పోస్టులు మంజూరు -డీఈవో సామా సుబ్బారావు

**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 14**

మార్కాపురం జిల్లాకు 462 అకడమిక్ ఇన్స్పెక్టర్ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సామా సుబ్బారావు తెలిపారు. ఇందులో 282 సెకండరీ గ్రేడ్ పోస్టులు, 180 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు ఈ పోస్టులను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ పోస్టులను 8 నెలల కాలానికి భర్తీ చేస్తున్నామన్నారు. ఎంపికైన సెకండరీ గ్రేడ్ ఇన్స్పెక్టర్ లకు నెలకు రూ.10 వేలు, స్కూల్ అసిస్టెంట్ లకు రూ.12,500 గౌరవ వేతనం చెల్లిస్తామని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఈ



నెల 19వ తేదీ లోగా సంబంధిత మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అకడమిక్ మార్కులకు 75 శాతం, ప్రొఫెషనల్ అర్హతలకు 25 శాతం వెయిటేజ్ ఇచ్చి ఎంపిక చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, డీఈవో, డిప్యూటీ డీఈవో లు సభ్యులుగా ఉండే కమిటీ పూర్తి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ చేపడుతుందన్నారు. ఎంపికైన వారు సెప్టెంబర్ 1 నుంచి ఏప్రిల్ చివరి వరకు పనిచేస్తారని డీఈవో తెలిపారు.

## విద్యార్థి దశ నుండి దేశభక్తి పెంపొందాలి.. తాసిల్దార్ రవి నాయక్

**సంతమాగులూరు, (బల్లికురవ) పెన్ పవర్, ఆగస్టు 14**

ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులలో దేశభక్తి భావం, సమైక్యవాదం పెంపొందాలని తాసిల్దార్ రవి నాయక్ అన్నారు . మండలంలోని అంబడిపూడి గ్రామంలో శుక్రవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన తిరంగా ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు .సువిశాల భారతదేశంలో జాతీయ సమైక్యతకు, నవభారత దేశ నిర్మాణంలో నేటి విద్యార్థులు రేపటి రోజున క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు.దేశభక్తి, జాతీయ సమైక్యత, యువతలో మరింత పెంపొందించడమే హర్గర్ తిరంగా కార్యక్రమ లక్ష్యం అన్నారు. స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగ ఫలాలను గుర్తు చేసుకుంటూ, దేశ ప్రగతిలో యువత భాగస్వాములు కావటంతో పాటు ప్రతి గ్రామంలోనూ



ప్రతి ఇంటిపైన జాతీయ జెండా రెపరెపలా అడాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు లక్ష్మీనారాయణ, రమేష్ బాబు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బీజేపీతోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యం

### డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



**పొదిలి పెన్ పవర్ ఆగస్టు 14**

బీజేపీతోనే దేశంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.మార్కాపురం జిల్లా పొదిలి పట్టణంలోని ఎన్జీవో భవన్‌లో గురువారం బీజేపీ నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజల సంక్షేమం, మౌలిక వసతులు, ఆర్థిక ప్రగతికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగలక్ష్మీ, జిల్లా బీజేపీ అధ్యక్షులు పీవీ కృష్ణారావు, జిల్లా బీజేపీ ఇన్ ఛార్జ్ కొక్కెర శ్రీనివాస్ యాదవ్, బెల్లకొండ విజయలక్ష్మి, జేవీ నారాయణ, తంగిరాల అశోక్ రెడ్డి, ఎం శివప్రసాద్, నరాల శ్రీనివాసరెడ్డి, కే. పిచ్చయ్య తదితరులు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# కాలుష్యకోరాల్లో సత్యవరం గ్రామ ప్రజలు.





**నామకర్థంగా వ్యవహరిస్తున్న పంచాయతీ శాఖ అధికారులు..**

**పెనుమంట్ర పెన్ పవర్ ఆగస్టు 14:** పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం వెలగలేరు నుండి సత్యవరం గ్రామం కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న స్మశాన వాటిక లో వెలగలేరు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్నటువంటి చెత్తను తీసుకుని వచ్చి వేయడం తో చెత్త కొండలను తలపిస్తుంది. ఇదే ప్రధాన మార్గం వైపున స్కూల్ విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు నిత్యం అనేకమంది ప్రయాణిస్తూ ఉంటారు. దీనితో వివిధ గ్రామాల నుండి సేకరించినటువంటి చెత్త గాలికి ఎగిరి ప్రయాణికుల పై పడుతుంది. దీనితో ఆ చెత్తలు ఉన్నటువంటి బాక్టీరియా వాహన ప్రయాణికులకు సోకడంతో అనారోగ్యనికి గురవుతున్నారు. వివిధ గ్రామాల నుండి సేకరించినటువంటి చెత్త పదార్థాలును కుప్పలు కుప్పలుగా వెయ్యడంపై స్థానికులు ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న నామమాత్రంగా వ్యవహరిస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదంటూ చెబుతున్నారు. ఈ మార్గాన నడిచే వెళ్లే ప్రజలకు వాహన ప్రయాణికులు చెత్త నుండి వచ్చే దుర్వాసనకు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దీనికి శాశ్వత పరిష్కారం చూపాలంటూ. సత్యవరం గ్రామ ప్రజలు మరియు వాహన ప్రయాణికులు, ఉన్నతాధికాలని కోరుతున్నారు...

## స్వాతంత్ర దినోత్సవ పూర్తి.. నేటి తరానికి ఆదర్శం.





**తిరంగా ర్యాలీలో ఎమ్మెల్యే బొలిశెట్టి, బిజెపి నేతలు.**

**తాడేపల్లిగూడెం,పెన్ పవర్. ఆగస్టు 14.**దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తాడేపల్లిగూడెం పట్టణంలో బిజెపి కూటమి పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా యాత్ర ర్యాలీని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ భారతమాతకు పుష్పాంజలి ఘటించి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల దాస్యశృశీ ఖలాల నుంచి దేశాన్ని విముక్తి చేసేందుకు ఎందరో మహనీయులు త్యాగాలు చేశారని ఆయన నివాళులర్పించారు. స్వాతంత్ర ఉద్యమంలో తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన దంపతులు స్వాతంత్రోద్యమంలో ఎంతో సాహసమైన పాత్ర వహించారన్నారు. వీరితోపాటు గూడెం పట్టణానికి చెందిన పలువురు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న పట్టణానికి చెందిన మహనీయులు అసలు కృష్ణమూర్తి ఆంజనేయలక్ష్మి, విగ్రహాలతో పాటు కన్నెగంటి హనుమంతు, అల్లూరి సీతారామరాజు అంటే అనేకమంది విగ్రహాలను ఇక్కడ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రగతిఫదంలో పయనిస్తుందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్రం ఉద్యమశీ తొలి దశలో కలకత్తా నగరశీ బిపిన్ చంద్రపాల్ ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చి స్వాతంత్రోద్యమ యజమాని మరింత వేగవంతం చేసేందుకు ప్రజలు గంగా నదిలో మునక వేసి వందేమాతరం అని నినదించాలని ఇచ్చిన పిలుపుమేరకు వందేమాతరం నినాదంతో కలకత్తా నగరం మారుమోగిందన్నారు. ఇది దేశవ్యాప్తంగా స్వాతంత్రోద్యమానికి స్ఫూర్తినిచ్చింది అన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు అటు స్వాతంత్ర ఉద్యమంలోనూ స్వాతంత్ర అనంతరం నేటి వరకు వందేమాతర గీతం ఒక దివ్య మంత్రంగా స్ఫూర్తిదాయకమైందన్నారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తితో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 ఏళ్లుగా దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందన్నారు. అట్టడుగున ఉన్న భారతగా ఆర్థిక స్థాయిని నేడు ప్రపంచంలో మూడో స్థానానికి తీసుకువెళ్లిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని అన్నారు. మహనీయుల స్ఫూర్తితో నేటితరం ముందుకు సాగాలని కోరారు. బిజెపి నర్సాపురం పార్లమెంటరీ మీడియా ఇన్చార్జి నరిసే సోమేశ్వరరావు మాట్లాడితూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగం ఫలితంగా నేడు భారతదేశశీ ప్రగతి పదంలో నడుస్తోందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాలలోనూ ఎంతో అభివృద్ధి చేస్తుందన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశ స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన మహనీయులను విలన్గా చిత్రీకరించే విధంగా పాఠ్యాంశాలు రూపొందించారని ధ్వజమెత్తారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి నేటి తరానికి భావితరాలకు వాటిని అందిస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి పట్టణం అధ్యక్షులు దువ్వా శ్రీను మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని విద్యార్థులు యువత ప్రజల్లో నింపేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు పట్టణంలో తెలంగాణ నిర్వహించడం హార్షణీయమన్నారు. అభివృద్ధి సంక్షేమం కోసం విశేష కృషి చేస్తున్నావెన్నారు. జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం సుదీర్ఘకాలం ఎందరో మహనీయులు త్యాగాలు చేసి స్వాతంత్రం సాధించారన్నారు. నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలోని డబుల్ ఇంజన్ సర్కార్ దేశాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తోందన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ కు విశేషకృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం లోబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, నవీన్,పెదపోలు వీర రాఘవులు,తెలుగు దేశం నాయకులు మైలవరపు రాజేంద్ర ప్రసాద్, మద్దిపాటి ధర్మేంద్ర, బిజెపి రాష్ట్ర గారి వర్గ సభ్యులు కోట రాంబాబు, పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ముప్పిడి సురేష్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు అడపా రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, పడాల కావ్యరెడ్డి, కార్యదర్శి కసిరెడ్డి నాగదుర్గ, కిసాన్ మోర్చా చెరుకూరి గంగాధర్, ఓ బిసి మోర్చా రాష్టకార్యవర్గ సభ్యులు మారిశెట్టి నరసింహ మూర్తి, మహిళా మోర్చా అధ్యక్షురాలు గోకా మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సన్నిధి లక్ష్మి దుర్గ,తుట్టగుంట కృష్ణ కుమారి, కూటమి పార్టీలు నాయకులు, శశి ఇంజినీరింగ్ కళాశాల, వాసవి ఇంజినీరింగ్ కళాశాల, జి ఎం ఆర్, శ్యామల జూనియర్ కళాశాల ల విద్యార్థులు భారీ ఎత్తున మువ్వన్నెల జండాలు చేతబూని వందేమాతరం నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఛత్రపతి శివాజీ సెంటర్ నుంచి శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది

## త్రివర్ణ పతాకం రంగులో మున్సిపల్ కార్యాలయం, పోలీసు స్టేషన్

### రంగు రంగుల విద్యుత్ దీపాలవెలుగులు విరాజిమ్ముతున్నాయి







**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 14**

ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది పంద్రాగస్టు ను పురస్కరించుకుని పట్టణం లోని పలుప్రభుత్వకా ర్యాలయలు విద్యుత్ దీపకాంతులతో వెలుగులు విరజిమ్ముతున్నాయి. పట్టణం లోని మున్సిపల్ కార్యాల యం. గిద్దలూరు పోలీస్ స్టేషన్లు విద్యుత్ దీపకాంతులతో వెలుగొందు తున్నాయి ప్రత్యేక త్రివర్ణ పతాక రంగులో దీపాలు వేయటం తో త్రివర్ణ రంగులో కార్యాలయాలు దేదీప్యమానంగా వెలుగొందు తున్నా యి. ఈ దృశ్యాలు చూపరులను ఆకర్షిస్తున్నాయి. ఇదిలా ఉండగా మున్సిపల్ కార్యాలయం లో మహి ళలు రంగవల్లులు తీర్చిదిద్దారు. దీంతో మున్సిపల్ కార్యాలయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## రాష్ట్ర ప్రజలకు 80 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు - ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 14**



భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. బ్రిటీష్ వారి పాలన నుండి విముక్తి పొందటానికి నిర్వహించిన జాతీయోద్యమంలో ఎందరో మహానుభావులు, త్యాగధనులు పోరాటాలు చేశారని, దేశ విముక్తి కోసం చేసిన పోరాటం ప్రపంచంలోనే అపూర్వమైనదని ఆయన తెలిపారు. దీర్ఘకాలంగా సాగిన పోరాటంలో ఎంతోమంది స్ఫూర్తి ప్రదాతలు అసువులు బాసారని, వారి త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని పేర్కొన్నారు. భారతదేశ సార్వభౌమత్వన్నీ సమగ్రతను కాపాడుకోవడం మన భాధ్యతగా భావించాలని, దేశం కోసం పోరాడిన త్యాగధనులకు నివాళులు అర్పిస్తూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో దేశ సమగ్రత, భద్రత, ప్రగతికి సమైక్యంగా కృషి చేస్తూ దేశాన్ని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళదామని దామచర్ల జనార్దన్ పిలుపునిచ్చారు.

## త్యాగధనుల జీవితాలు, విద్యార్థుల ప్రగతికి పునాది కావాలి.. డి ఎల్ డి ఓ





**సంతమాగులూరు, (బల్లికురవ), ఆగస్టు 14**

భారత దేశ స్వాతంత్ర సం గ్రామంలో అసువులు బాసిన త్యాగధనుల జీవితాలు నేటితరం బాల బాలికలకు ఆదర్శం కావాలని డి ఎల్ డి ఓ ఉమాదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని గుంటుపల్లి స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయంలో, రికార్డుల తనిఖీ అనంతరం మొక్కలు నాటారు. అక్కడనుండి ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కుసుమకుమారి మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం, అమరులైన త్యాగధనుల ఆశయ సాధన కోసం దేశభక్తిని పెంపొందించుకుంటూ, దేశం గర్వించే స్థాయికి నేటి విద్యార్థులు ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అంజనాదేవి పంచాయతీ కార్యదర్శి మీరావాలి ,, సిబ్బంది ఉన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి: 11 మంది అరెస్ట్



**తర్లుపాడు పెన్ పవర్ ఆగస్టు 14**

తర్లుపాడు మండలం గానుగపెంట శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు.తర్లుపాడు ఎస్ఐ బసవరాజు ఆధ్వర్యంలో సిబ్బంది పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో 11 మందిని అరెస్ట్ చేశారు. పోలీసులు వారి వద్ద నుంచి 1.20 లక్షల నగదు, 9 ద్విచక్ర వాహనాలు, 11 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## త్రిపురాంతకం లో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం





**త్రిపురాంతకం పెన్ పవర్ ఆగస్టు 14:**

త్రిపురాంతకం మండలంలో మండల అధ్యక్షుని సముద్రాల ముని మల్లికార్జున రావు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటేలా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి, సుమారు 100 అడుగుల జాతీయ జెండాను చేతబూని హర్ ఘర్ తిరంగా సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ర్యాలీ సందర్భంగా దేశభక్తి నినాదాలతో త్రిపురాంతకం మండలంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ మీడియా ప్రతినిధి శ్రీ ఏలూరి రామచంద్ర రెడ్డి పాల్గొని విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. జాతీయ జెండా పట్ల గౌరవం, దేశభక్తి భావనను ప్రతి ఒక్కరిలో పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కొండ్రు పిచ్చయ్య , జిల్లా నాయకులు శ్రీ బందెల నరసయ్య , మండల ఉపాధ్యక్షులు పాతకోటి రాజేశ్వరరావు , హరికృష్ణ , గురునాథం , సోముడు , ఈశ్వర్ తదితర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాను ప్రదర్శిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.